విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగననున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 | సంచిక : 125 | ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి | పేజీలు : 08, | వెల రూ. 2రూ/ | బుధవారం - 04 - డిసెంబర్- 2024

ఖబర్దార్ తెల్సుకుందాం రండి...

- రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు.
- హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్
- తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి..
- కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల

కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి మాస్ సవాల్

అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారు.

హైదరాబాద్: ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి...

రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని

రేషన్ బియ్యం తరలిపోతుండం

పట్ల పవన్ ఆగ్రహం

2లో

"సీజ్ ద షిప్"... వైరల్ అవుతున్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

ఇటీవల కాకినాడ పోర్టులో పవన్ కల్యాణ్ చెకింగ్

స్టెల్లా అనే నౌకలో తనిఖీలు

"సీజ్ ద షిప్" అంటూ స్పాట్ లోనే ఆదేశాలు

అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొన్ని రోజుల కింద కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలు

వికలాంగులు, సామాన్య ప్రజలు ఒక్కటే

- ప్రపంచంలో 100 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారని..
- దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను భువనేశ్వరి పంపిణీ చేశారు.
- ప్రజలకు ఏది అవసరమో అది అందించడంలో ముందు ఉంటామని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు.
- దివ్యాంగులకు మొదలటి నుంచి టీడీపీ అండగా ఉంటోందని సీఎం చంద్రబాబు అన్నారు.

హైదరాబాద్/అమరావతి, డిసెంబర్ 3: ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను భువనేశ్వరి పంపిణీ చేశారు. అనంతరం భువనమ్మ మాట్లాడుతూ.. ప్రపంచంలో 100 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారని.. అందులో రెండున్నర కోట్ల మంది భారతదేశంలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఇవి గుర్తించి వికలాంగుల కోటా, పెన్షన్‌లు వంటివి ఇస్తున్నాయన్నారు. చాలామంది దివ్యాంగులు.. సహాయంతో తమను తాము నమ్ముకుని గొప్పస్థాయికి వెళ్లారని తెలిపారు. అలాగే ఏం తీసుకోకుండా పట్టుదలతో, నిరూపించుకోవాలని కూడా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. కొంతమంది పుట్టుకతో మరికొందరు కొంతమంది ప్రమాదాల వల్ల దివ్యాంగులు అవుతారన్నారు. వికలాంగులు, సామాన్య ప్రజలు ఒక్కటే అని తెలిపారు. అందరూ అందరిని ఆదరించుకోవాలని.. ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

మాకు న్యాయం కావాలి: అంబటి, అవినాష్



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సజ్జల భార్గవ్ రెడ్డిని టార్గెట్ చేసి కేసులు పెట్టారని
- వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి కొడుతున్నారని ఆరోపించారు.
- వీటన్నింటిపైనా తాము న్యాయపోరాటం చేస్తామన్నారు.

అమరావతి పనులకు మళ్లీ టెండర్లు...

2లో

అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామన్న మంత్రి నారాయణ

కమిటీ నివేదిక మేరకు పాత టెండర్లు రద్దు చేస్తున్నట్టు వెల్లడి

డిసెంబరు చివరి నాటికి కొత్త టెండర్లు పిలుస్తామని వివరణ

జనవరి నుంచి పనులు ప్రారంభం!

మూడేళ్లలో అమరావతి పూర్తయ్యేలా కార్యాచరణ

అమరావతి : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. మిగతా..2లో

హైడ్రా కూల్చివేతలు మళ్లీ స్టార్ట్..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న సంచలన నిర్ణయమే హైడ్రా . ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న చాలా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం చేసింది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను తీసుకువచ్చింది. దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారుమోగిపోయింది.

అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో ఇవాళ(మంగళవారం) హైడ్రా అధికారులు కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా.

జూలై 26 నుంచి

రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం

దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా.

ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది.

కూల్చివేతలు చేపట్టారు.

ఏపీకి పొంచి ఉన్న మరో ముప్పు..

మరో బాంబు పేల్చారు వాతావరణ శాఖ అధికారులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను వణికిస్తోంది. ఈ తుపాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

అమరావతి: ఏపీని ఓ వైపు ఫెంగల్ తుపాను భయపడుతుండగా..

అయ్యప్ప భక్తులకు తప్పిన పెను ప్రమాదం..

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా: శ్రీకాకుళం జిల్లాలో అయ్యప్ప భక్తులకు పెను ప్రమాదం తప్పింది. భక్తులు ప్రయాణిస్తున్న ప్రైవేట్ బస్సులో ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. వెంటనే అలర్ట్ అయిన భక్తులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

భక్తులు సేఫ్.. బస్సు దగ్ధం

రేగిడి మండలం మజ్జిరాముడుపేట గ్రామానికి చెందిన 41 మంది అయ్యప్ప భక్తులు నవంబర్ 25న ప్రైవేట్ ఏసి బస్సులో శబరిమలైకి వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా కంచి సమీపంలో అకస్మికంగా బస్సులో మంటలు చెలరేగాయి. వెంటనే అలర్ట్

జేసీ ప్రభాకర్ రెడ్డిపై పెద్దారెడ్డి ఫైర్

అనంత వెంకట్రామిరెడ్డిపై జేసీ వ్యాఖ్యలు

అభ్యంతరకరమన్న పెద్దారెడ్డి

వైసీపీ నేతలపై దాడులు

పెరిగిపోయాయని వ్యాఖ్య

తనను తాడిపత్రికి వెళ్లకుండా

అడ్డుకుంటున్నారని మండిపాటు

వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంక ట్రామిరెడ్డిపై తాడిపత్రి

ప్రజలను మాయ చేయడంలో

మేమే ఫస్ట్ అంటున్న వైసీపీ..

వైసీపీ తప్పులను ప్రజలు ఎంత క్షుణ్ణంగా పరిశీలించారనే విషయం స్పష్టమవుతోంది.

బయటకు పొక్కకుండా అప్పటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందనే చర్చ

కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని, దీని వెనుక ఓ ముఠా హస్తం ఉందని,

ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం....

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం

వివిధ ప్రభుత్వ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం

బియ్యం అక్రమ రవాణా అంశంపై చర్చ

జల్ జీవన్ మిషన్ ఆలస్యం కావడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి



సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసింది. పలు రంగాల్లో ప్రభుత్వ విధానాలకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ, టెక్స్ టైల్స్ గార్మెంట్ పాలసీ, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ (4.0)లకు రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అంతేకాదు... పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను క్యాబినెట్ ఆమోదించింది. హోమియోపతి, ఆయుర్వేద ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు కూడా నేటి సమావేశంలో ఆమోదం లభించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలు, ఇంటిగ్రేటెడ్ టూరిజం పాలసీ, క్రీడా విధానంలో మార్పులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ భేటీలో బియ్యం అక్రమ రవాణా అంశం కూడా చర్చించారు. ప్రభుత్వానికి ఈ మాఫియా సవాల్ గా మారిందని, దీనికి అడ్డుకట్ట వేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కాకినాడ పోర్టులో అరబిందో సంస్థ 41 శాతం వాటాను లాగేసుకుందని ఆరోపించారు. ఆస్తులు గుంజుకోవడం వైసీపీ హయాంలో ట్రెండ్ గా మారిందని వ్యాఖ్యానించారు.

తప్పుడు కేసులు బనాయించడమే

నీకు చేతనవుతుందని ఆగ్రహం

- నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపణ
- లక్ష కేసులు పెట్టించినా ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టీకరణ

హైదరాబాద్ :రేవంత్ రెడ్డీ... నీకు చేతనైంది తప్పు చేసి దబాయించడం... తప్పుడు కేసులు బనాయించడమే కదా అంటూ బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ట్వీట్ చేశారు. "అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు,

ఏపీకి పొంచి ఉన్న మరో ముప్పు..

మరో బాంబు పేల్చారు వాతావరణ శాఖ అధికారులు. ఏపీకి ఫెంగల్ ముప్పు తక్కువే అయినా.. మరో ముప్పు పొంచి ఉందని ప్రకటించారు. డిసెంబర్ రెండో వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడబోతోందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఈ అల్పపీడనం వాయుగుండంగా మారి తుపానుగా పరిణమించే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావం ఏపీపై అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు.

హడలెత్తిస్తున్న ఫెంగల్..

ఫెంగల్ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను వణికిస్తోంది. ఈ తుపాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఏపీలో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడుతున్నాయి. నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. మంగళవారం నాడు కూడా దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడుతాయని అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఫెంగల్ తుపాను బలహీనపడుతోందని.. క్రమంగా అరేబియా సముద్రం వైపు కదులుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అయితే, ఫెంగల్ తుపాను ఏపీపై పెద్దగా ప్రభావం చూపకపోయినా.. మరో ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పొంచి ఉన్న మరో ముప్పు..

ఓవైపు ఫెంగల్ తుపాను ప్రభావం కొనసాగుతుండగానే.. మరో ముప్పు ముంచుకొస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. డిసెంబర్ రెండో వారంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, ఇది వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం ఏపీలోని దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. తీర ప్రాంత జిల్లాలో భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందంటున్నారు.

వికలాంగులు, సామాన్య ప్రజలు ఒక్కటే

మనవసేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారని.. దాన్నే ట్రస్ట్ ఆచరిస్తుందని తెలిపారు. ప్రజలకు ఏది అవసరమో అది అందించడంలో ముందు ఉంటామని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులకు మొదలటి నుంచి టీడీపీ అండగా ఉంటోందని సీఎం చంద్రబాబు అన్నారు. "ఆత్మవిశ్వాసాన్ని అణువణువునా నింపుకుని అందరితో సమానంగా ముందడుగేస్తోన్న దివ్యాంగులకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు. ప్రోత్సహిస్తే దివ్యాంగులు ఏదైనా సాధించగలరని మేం బలంగా నమ్ముతాం. అందుకే దివ్యాంగులకు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటోంది. దివ్యాంగుల కోసం మూడు చక్రాల మోటారు వాహనాలు, స్వయం ఉపాధి పొందేందుకు రూ.1 లక్ష సబ్సిడీతో రుణాలు అందించి వారికి అండగా నిలిచాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచి ఇస్తున్నాం.

దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం: లోకేష్

"ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విభిన్న రంగాల్లో ప్రతిభాపాటవాలు చాటుతున్న విభిన్న ప్రతిభావంతులకు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటోంది. త్రిచక్ర మోటారు వాహనాలు, ఆర్థిక ఆసరా అందించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల పింఛన్ రూ.6000 కు పెంచాం. దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం. అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం...

ఇక, కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ పథకం రాష్ట్రంలో అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుండడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ వంటి ప్రాధాన్య పథకం ఇంకా డీపీఆర్ స్థాయిని దాటకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, తాగునీటి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కూడా మాట్లాడారు. జల్ జీవన్ మిషన్ ను ఏపీ సద్వినియోగం చేసుకోవడంలేదని ఢిల్లీలో కూడా చెప్పుకుంటున్నారని వెల్లడించారు. అధికారుల ఉదాసీనత వల్లే ఈ పథకం ఆలస్యమవుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా ఈ పథకంపై స్పందించారు. ఇది అందరికీ చేరువయ్యే భారీ ప్రాజెక్టు అని... దీన్ని మిషన్ మోడ్ లో ముందుకు తీసుకెళ్లడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని స్పష్టం చేశారు.

రేషన్ బియ్యం తరలిపోతుండం పట్ల పవన్ ఆగ్రహం

నిర్వహించి, రేషన్ బియ్యం అక్రమ తరలింపును గుర్తించారు. ఆయన కాకినాడ నుంచి ఆఫ్రికా వెళుతున్న స్టెల్లా అనే నౌకను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నౌకలో పీడీఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించి "సీజ్ ద షిప్" అంటూ ఆదేశాలు జారీ చేశారు. పోర్టు ఉన్నది స్మగ్లింగ్ చేసుకోవడానికా... మీ బాస్ కు తెలుసా... ఎంత దేంజరస్ గేమ్ ఆడుతున్నాడో? ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశం అంటూ నౌక సిబ్బందిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత మంత్రులకు భిన్నంగా స్పాట్ లోనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ద్వారా పవన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. కాగా, పవన్ "సీజ్ ద షిప్" అంటూ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియోలను జనసైనికులు, పవన్ అభిమానులు విపరీతంగా లైక్, షేర్ చేస్తున్నారు. అటు, పవన్ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. పవన్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల శాఖ, పోర్టు, కస్టమ్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తాజాగా మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేశారు.

తప్పుడు కేసులు బనాయించడమే నీకు చేతనవుతుందని ఆగ్రహం

నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు" అని ధ్వజమెత్తారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశావని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో తన మీద సంబంధం లేని కేసు పెట్టారన్నారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే... మానకొండూరులో అక్రమ కేసు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఈరోజు పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు. "నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా... నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను... ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంతవరకు ఆగను" అని రాసుకొచ్చారు.

జేసీ ప్రభాకర్ రెడ్డిపై పెద్దారెడ్డి ఫైర్

టీడీపీ మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. జేసీ వ్యాఖ్యలపై తాడిపత్రి వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించారు. వెంకట్రామిరెడ్డిపై జేసీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఆయన అన్నారు. జేసీ వర్గీయులు తాడిపత్రిలో విచ్చలవిడిగా మట్కా, పేకాట ఆడిస్తున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలపై దాడులు పెరిగిపోయాయని చెప్పారు. బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. తనను కూడా తాడిపత్రికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. అధికారం ఉందని ఏమి చేసినా చెల్లుతుందని అనుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

మాకు న్యాయం కావాలి: అంబటి, అవినాష్

విజయవాడ: వైసీపీ నేతలు అంబటి రాంబాబు, దేవినేని అవినాష్ పోలీసు కమీషనర్ ను కలిశారు. సజ్జల భార్గవరెడ్డి డ్రైవర్ సుబ్బారావు విషయంలో తగిన న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ.. సజ్జల భార్గవరెడ్డి వద్ద సుబ్బారావు అనే డ్రైవర్ ఐదేళ్లుగా పని చేస్తున్నాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సజ్జల భార్గవ్ రెడ్డిని టార్గెట్ చేసి కేసులు పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు ఆగిరిపల్లి వద్ద సింహాద్రి అప్పన్న పేట గ్రామంలో నివాసం ఉంటున్న సుబ్బారావు ఇంటికి పోలీసులు మఫ్టీలో వెళ్లి.. సజ్జల భార్గవ్ రెడ్డికి సంబంధించిన విషయాలు చెప్పాలని అడిగారని అయితే, తనకు తెలియదని చెప్పినా వినకుండా పోలీసులు అతన్ని బలవంతంగా తీసుకువెళ్లారని అన్నారు. సుబ్బారావును విజయవాడ తీసుకువచ్చిన పోలీసులు ఒక అపార్టుమెంట్ లో ఉంచి ముసుగు వేసి కొట్టినట్లు తెలిపారు. తీవ్ర గాయాలతో ఉన్న సుబ్బారావును ఒక ప్రైవేటు ఆసుపత్రి వద్ద వదిలేసి వెళ్లారని.. ఈ ఘటనపై విచారణ చేసి న్యాయం చేయాలని పోలీసు కమీషనర్ ని కలిసినట్లు తెలిపారు. విజయవాడలో గౌతమ్ రెడ్డిపై సెక్షన్ 307 వేశారని, వారి ఇంట్లో ఏ విధంగా పోలీసులు ప్రవేశించారో వీడియోలు రికార్డు అయ్యాయని తెలిపారు. కడపలో రవీంద్రను పోలీసులు కొట్టారని తెలిపారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి కొడుతున్నారని ఆరోపించారు. వీటన్నింటిపైనా తాము న్యాయపోరాటం చేస్తామన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న పోలీసులపై న్యాయస్థానాల్లో కేసులు వేస్తామని వ్యాఖ్యానించారు.

అమరావతి పనులకు మళ్లీ టెండర్లు...

కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 014-19 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు.

ప్రజలను మాయ చేయడంలో మేమే ఫస్ట్ అంటున్న వైసీపీ..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ నాయకుల తీరు ఈ మధ్య కాలంలో కొంచెం విచిత్రంగా ఉందనే చర్చ జరగుతోంది. ఐదేళ్ల వైసీపీ పాలనను చూసిన జనం, ఆ పార్టీకి ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా దక్కకుండా తీర్పునిచ్చారు. తమ పాలన ఎంతో అద్భుతమని వైసీపీ నేతలు ప్రచారం చేసినప్పటికీ ప్రజా తీర్పు చూస్తే వైసీపీపై ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారు.. వైసీపీ తప్పులను ప్రజలు ఎంత క్షుణ్ణంగా పరిశీలించారనే విషయం స్పష్టమవుతోంది. అధికారం పోయినప్పటికీ వైసీపీ వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడంలేదనే చర్చ జరుగుతోంది. వైసీపీ హయాంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందంటూ అప్పటి విపక్ష పార్టీలు టీడీపీ, జనసేన ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. విపక్షాలు ఎంత చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోగా.. ఏం జరగడంలేదంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేసింది. అధికారం పోయినా కొందరు వైసీపీ నాయకులు కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం రవాణా చేయడంతో పాటు, రాష్ట్రంలో అనేక అక్రమ దందాలను ఇంకా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్నవారిలో వైసీపీ నేతలు ఉన్నారని కూటమి నేతలు చెబుతుండగా.. తమపై మచ్చ

పడకుండా ఉండేందుకు వైసీపీ తెగ ప్రయత్నం చేస్తోందట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని, కూటమి ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలంటూ ప్రజలను మభ్య పెట్టేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందని కూటమి నేతలు అంటున్నారు. వైసీపీ హయాంలో రేషన్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసినా, ఆ విషయం బయటకు పొక్కకుండా అప్పటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందనే చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడంతో ప్రజల దృష్టి మరల్చేందుకు, ఆ తప్పును కూటమి ప్రభుత్వంపై వేసేందుకు వైసీపీ తెగ ప్రయత్నిస్తోందనే ప్రచారం జరుగుతోంది.

ఆ విషయంలో ఫస్ట్ అంటున్న వైసీపీ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ప్రజల మధ్య ఎక్కువగా కనిపించడంలేదట. వారంలో సంగం రోజులు బెంగళూరులో, మరో సగం రోజులు తాడేపల్లిలో ఉంటూ వస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. తాడేపల్లికి వచ్చినప్పుడు కొందరు పార్టీ నేతలను మాత్రం కలుస్తున్నారట. పార్టీ నాయకులతో సమావేశమైనప్పుడు ప్రజల దృష్టిని ఎలా మరల్చాలి, ప్రజలను ఎలా మాయ చేయాలనే విషయంలో ట్రైనింగ్ ఇస్తున్నారేమో అనే విధంగా చర్చ జరుగుతోంది. ప్రజలు తమపై విశ్వాసం కోల్పోవడంతో, తిరిగి విశ్వాసం పొందడానికి చాలా సమయం పడుతుందని, ఈలోపు కూటమి ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసాన్ని పెంచుకోకుండా, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసేవిధంగా వైసీపీ అధ్యక్షులు జగన్ తన పార్టీ నాయకులకు శిక్షణ ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని, దీని వెనుక ఓ ముఠా హస్తం ఉందని, ఆ ముఠాలో వైసీపీ నాయకుల పాత్ర ఉందనే ఆరోపణలు రావడంతో, తమ పార్టీ నేతలకు సంబంధం లేదని నేరుగా చెప్పకుండా పొంతనలేని అంశాలను తెరపైకి తీసుకొచ్చి ప్రజల దృష్టి మరల్చేందుకు వైసీపీ ఎంతో శ్రమిస్తుందట. ఇప్పటికైనా వైసీపీ తన తీరు మార్చుకుని ప్రజల విశ్వాసం పొందేందుకు ప్రయత్నిస్తుందా.. లేదంటే ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటుందా అనేది వేచి చూడాలి.

ఖబర్దార్ తెల్చుకుందాం రండి...

మొదటి పేజీ తరువాయి

మూసీ ప్రక్షాళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధించాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం

హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో ఇవాళ(మంగళవారం) "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు' నిర్వహించారు. హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు. సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండర్ పాసులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.

ప్రపంచంతో హైదరాబాద్ పోటీ ..

గతేడాది డిసెంబర్ 3నే ప్రజాపాలనకు ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్ల తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ

వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాంలోనే హైదరాబాద్‌కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారం..

అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయపడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశారు. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్‌రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..

చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో.. గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో.. మోదీని తీసుకువస్తారో.. వాళ్ల ఇష్టమన్నారు.. తెలంగాణకు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా.. అడ్డుకుంటాం అంటే ఓప్పుకోమని హెచ్చరించారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

హైడ్రా కూల్చివేతలు మళ్లీ స్టార్ట్.. టెన్షన్ టెన్షన్

మొదటి పేజీ తరువాయి

ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానికంగా లేఅవుట్లను పరిశీలించి.. పార్కు స్థలంగా హైడ్రా అధికారులు గుర్తించారు. కంటైనర్ తొలగించి పార్కు స్థలాన్ని కాలనీవాసులకు హైడ్రా అధికారులు అప్పగించారు.

తీవ్ర వ్యతిరేకత రావడంతో..

అయితే.. హైడ్రా కూల్చివేతలపై ప్రజలు హడలెత్తిపోయారు. ఎప్పుడు ఎవరి ఇంటిని కూల్చివేస్తారో అని భయాందోళనలో గడిపారు ప్రజలు. హైడ్రా కూల్చివేతలపై పలు చోట్ల తీవ్రమైన వ్యతిరేకత కూడా వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ క్రమంలో హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు.

ఏకధాటిగా కూల్చివేతలు..

నగరంలోని కూకట్‌పల్లి, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను

కూల్చివేసింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించింది హైడ్రా. ఈ సమయంలో హైడ్రాపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. అలాగే అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. పగలు రాత్రి కూల్చివేతలు చేపట్టింది. దాదాపు17 గంటలపాటు హైడ్రా నాన్

విరివిగా క్రీడా పోటీలు జరగాలి..

ఫిబ్రవరి 1 నుండి 3 వరకు కాకినాడలో క్రీడ పోటీలు

ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2024-25 గోడపత్రిక ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి

రాయచోటి , జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,03.

రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు విరివిగా జరగాలని క్రీడల వెట్కపు అన్నీ వయస్సుల వారు పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో ఏపీ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు ఫిబ్రవరి 01 నుంచి 03 వరకు నిర్వహిస్తున్న 23 క్రీడలకు సంబంధించిన క్రీడ పోటీల పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పోటీలలో 30 సంవత్సరాల నుండి 105 సంవత్సరాల వరకు అందరు పాల్గొనే విధంగా ప్రతి 5 సంవత్సరాల కేటగిరి వారిని ఒక గ్రూపు చొప్పున అందరూ పాల్గొనే విధంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సేకం రాంప్రసాద్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు ఉన్నారు

గురుకుల పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్, డిసెంబర్ 3:- రామాపురం మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రామాపురం మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీటి సమస్య మరియు ల్యాబ్ లో పరికరాల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం మీపై ఉందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ నిర్వాహకులకు సూచించారు.

పల్నాటి వీరుల ఉత్సవాల్లో పాల్గొన్న కొమెర, వజ్రం

జనసముద్రంన్యూస్,, డిసెంబర్ 3.పల్నాడు జిల్లా కారంపూడి తిరునాళ్ళ నాల్గవ రోజు మహోత్సవంలో జరిగిన కోడిపోరు కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు మాచర్ల నియోజక వర్గం టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా పల్నాటి బ్రహ్మనాయుడు కోడిపుంజు ని, నాగమ్మ కోడిపుంజు ని ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

కొంకుదురు ఉన్నత పాఠశాలలో

డా. బాబు రాజేంద్రప్రసాద్ జయంతి ఉత్సవాలు

జనసముద్రంన్యూస్: బిక్కవోలు, డిసెంబర్:03 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో ఉన్నత పాఠశాలలోస్వాతుత్ర్య సమర యధుడిగా,భారత రాజ్యంగ పరిషత్ అధ్యక్షునిగా, స్వాతంత్ర్య భారత దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా, సామాన్య ప్రజల సంక్షేమానికి తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానాయకుడు బాబు రాజేంద్ర ప్రసాద్ అని కొంకుదురు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్లిపూడి శ్రీనివాస్ కొనియాడారు. బాబు రాజేంద్ర ప్రసాద్ 1884 డిసెంబర్ 3న బీహార్ లోని జిర్దాయి గ్రామంలో జన్మించారు. న్యాయవాది అయినప్పటికి కూడా మహాత్మ గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి తన జీవితాన్ని అర్పించారు. ఆయన సేవలను పురస్కరిచుకుని భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందించింది. బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని చిత్రపటాన్ని ఇంటరాక్టివ్ ప్లాట్ పానెల్ లో ప్రదర్శించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.శ్రీ కృష్ణ సాయి, పి. ఈశ్వర రెడ్డి, ఎమ్. లక్ష్మణరెడ్డి, కె. అప్పారావు, ఎమ్. వలీషా, కె. సుధాకర రెడ్డి, ఎమ్.వి.వి.ఎస్.ఎన్. చౌదరి, ఎమ్. శిరిష, టి. కృష్ణ, ఎన్.నిర్మలజ్యోతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయచోటి నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ

రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ చొరవతో 416.96లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

గత ప్రభుత్వ హయాంలో వసతుల లేమిలో ప్రభుత్వ సంక్షేమ గృహాలు

రాయచోటి , జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 3: రాయచోటి నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ ప్రారంభమైంది. రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ చొరవతో రూ.416.96లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భవనాలలోని వసతి గృహాల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. వసతి గృహాలలో పరిస్థితిలు అధ్వాన్నంగా తయారయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాయచోటి నియోజకవర్గంలోని వసతి గృహాల పరిస్థితులను, వసతుల లేమిని చూసి వాటిని అభివృద్ధి చేయాలన్న సత్సంకల్పంతో ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీసుకు వెళ్ళారు. ఈ మేరకు రాయచోటి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భవనాలలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు రూ.416.96 లక్షల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం స్పందించి నిధులు విడుదల చేసిన,ముఖ్యమంత్రికి, చొరవ చూపిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు

తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని జీకే రాచపల్లి, రాయచోటి లక్కిరెడ్డిపల్లి, చిన్న మండెం, గాలివీడు, నీలకంఠ రావు పేట, సంబేపల్లి తదితర వసతి గృహాలలోని పరిస్థితులను చక్కదిద్దడం జరుగుతుందని మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

మార్గశిర మాసం మంగళవారం సందర్భంగా కడియాల

గోవిందు శ్రీమతి పద్మావతి దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్:03తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..39వరోజు మాలధారణ చేసిన స్వాములు కి మార్గశిర మాసం మంగళవారం సందర్భంగా కడియాల గోవిందు శ్రీమతి పద్మావతి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, కడియాల గోవిందు శ్రీమతి పద్మావతి దంపతులు వారి కుమారుడు శివకుమార్ శ్రీమతి దుర్గాభవాని,కుమారుడు భాను శ్రీమతి యజ్ఞశ్రీ దంపతులు దుర్గాప్రసాద్ , మనవళ్లు జస్వంత్, లేఖ్యశ్రీ,జయకృష్ణ,వర్షిణిమరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.



బలభద్రపురం గ్రామంలో ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,డిసెంబర్:03 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలోని ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు స్థానిక బలబద్ర పురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో నవంబర్ 30 నుండి డిసెంబర్ 6 వరకు 7 రోజుల పాటు జరుగుచున్న కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అత్యంత ఘనంగా జరిగాయి.జీవాత్మ పరమాత్మల కళ్యాణ కారకమైనది ఆత్మజ్ఞానమేనని ట్రూత్ వివేకామృతం వ్యవస్థాపకులు శ్రీ వివేకానంద గారు పేర్కొన్నారు. ఈ క్రమంలో గురువు, గురువు అందించిన జ్ఞానం కీలక పాత్ర పోషిస్తాయని గురువు పై విశ్వాసం ఉన్నవారికి ఆత్మ జ్ఞానం సంపూర్ణంగా అవగతమై మోక్షదాయక స్థితిలోకి సాధకుడు చేరుకుంటారని శ్రీ వివేకానంద గారు ప్రబోధించారు. ఓంకారం యొక్క అసలైన అంతరార్థాన్ని తెలుసుకొని ప్రణవ ఉపాసన చేసినప్పుడు సాధకుడు ఏకత్వం అనే స్థితికి చేరుకుంటారని గురువైన శ్రీ వివేకానంద గారు అనుగ్రహ భాషణం చేశారు. ఆధ్యాత్మికంగా అత్యంత వైభవోపేతమైన స్థితికి తమను ఉద్ధరిస్తున్న గురువుకి హాజరైన సాధకులు తమ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వారు గురువు గారిని దర్శించుకున్నారు. ముంబయి, మధ్యప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుండి విచ్చేసిన సాధకులు వివేకామృతంతో తమ లో వచ్చిన పరిణితిని తెలియ చేసారు.

వయోజన విద్య వాలంటీర్ బాధ్యతలు మాకొద్దు

లక్కిరెడ్డిపల్లిరిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3

వయోజన విద్య వాలంటరీలగా బాధ్యతలు మాకొద్దని అంగన్వాడి కార్యకర్తలు మంగళ వారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మావతి కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు రోజువారి కార్యక్రమాలు అంగన్వాడి రిజిస్టర్లు వ్రాయడం ప్రీస్కూల్ కార్యక్రమాలు, పౌష్టిక ఆహారం పంపిణీ, యాప్ లలో డేటా నింపడం ఇటువంటి వాటితో అధిక పని భారంతో ఒత్తిడితో సతమతమవుతుంటే అధికారులు వయోజన విద్య వాలంటీర్లుగా పనిచేయాలని చెప్తున్నారు అని ఆ బాధ్యత మాకు మినహాయింపు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, ప్రధాన కార్యదర్శి ఓబులమ్మ, ప్రభావతి, రుక్మిణి, శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఫోటో రైట్ అప్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పద్మావతికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు

డిసిసి బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

- లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు డిసిసి బ్యాంకు సేవపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న బ్యాంక్ సిబ్బంది

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3 ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఈనెల రెండవ తేదీ నుండి 8వ తేదీ వరకు డిసిసి బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రజల్లోకి డిపాజిట్ల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిసిసి బ్యాంక్ ఉద్యోగి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు మంగళవారం నాడు లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిసి బ్యాంకు నందు సీనియర్ సిటిజనులకు 666 రోజులకు 8.35 శాతం వడ్డీ మరియు సాధారణ ప్రజలకు 7.85 శాతం వడ్డీ ఇస్తుందని తెలిపారు బంగారు ఆభరణాలు స్థిరాస్తి తాకట్టు గ్రామీణ పట్టణ గృహ నిర్మాణాలకు చిరు వ్యాపారులకు వర్కింగ్ క్యాపిటల్ స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తున్నామని వినియోగదారులు బ్యాంక్ సేవకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ వెంకటసుబ్బయ్య రమణయ్య హేమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు భారీ గుడ్ న్యూస్ , త్వరలో అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ : మంత్రి బాల వీరస్వామి

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 3,

ఏపీ లో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే వారికి వచ్చే పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచిన సర్కార్..తాజాగా వారి సంక్షేమాన్ని దృష్టి పెట్టుకుని మరో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. త్వరలోనే అర్హులైన వారందరికీ స్కూటీలను పంపిణీ చేయనుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. రాష్ట్ర జనాభాలో 2.23 శాతం మంది దివ్యాంగులు ఉన్నారని.. వారి హక్కులను కాపాడడంతో పాటు వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దివ్యాంగులు నానా అవస్థలు పడ్డారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల పాఠశాలలు, వసతి గృహాల్లో సకల సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం కేంద్రంగా దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు తమ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

పల్నాడు ఉత్సవాలలో రసవత్తంగా సాగిన కోడిపోరు

బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లును చేతబూనిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

నాయకురాలు నాగమ్మ శివంగిడేగను చేతబూనిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

కోడిపోరులో ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న ప్రభుత్వం చీఫ్ విప్ జి. వి ఆంజనేయులు, పలువురు ఎమ్మెల్యేలు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 3. పల్నాడు జిల్లా కారంపూడి వీరరాధనోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన కోడిపోరు రసవత్తరంగా ముగిసింది. కోడి పందాల్లో రాష్ట్రాల్లోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడి పందాలు తిలకించారు. ముందుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు బ్రహ్మనాయుడు వర్గం కలిగి నిలబడగా పెదకూర పాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నాగమ్మ వర్గం వైపు పాల్గొని ఇరువురు పోటాపోటీగా కోడిపందాలు వేయటంతో కోడిపోరు రసవత్తరంగా సాగింది. ఏకంగా రాష్ట్రం లోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడిపందాలు వేయటంతో ప్రజలు, ఉత్సవాలకు వచ్చిన భక్తులు సైతం భారీగా పాల్గొని తిలకించారు. పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అలనాటి పల్నాటి చరిత్ర లో చేపట్టిన కోడిపోరు ఘట్టాన్ని ఉత్సవాలలో నాలుగవ రోజు వీర్ల దేవాలయ ప్రాంగణంలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యం తరపున పల్నాటి బ్రహ్మనాయుడి చిట్టిమల్లు ను ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి చేతబూనారు. గురజాల రాజ్యం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగి డేగను గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము చేతబట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందాలను నిర్వహించారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి (చిట్టిమల్లు) రెండు సార్లు విజయం సాధిస్తుంది. మూడవ సారి ఎవరు గెలిస్తే వారు రాజ్యం వదిలి వెళ్లాలని అలనాడు బ్రహ్మనాయుడు ని నాయకురాలు నాగమ్మ రెచ్చగొడుతుంది. దీంతో మూడవ సారి కోడిపందెలకు పల్నాటి బ్రహ్మనాయుడు సిద్ధం అవుతాడు. ఈ మేరకు నాయకురాలు నాగమ్మ కుట్రలు కుతంత్రాలతో, నాగమ్మ కోడి అయిన శివంగి డేగ విజయాన్ని సాధిస్తుంది. దీంతో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెపుతుంది. ఈ కోడిపందెలు ఎంతో రసవత్తరంగా కొనసాగాయి. కోడిపోరు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు, పెదకూరపాడు శాసన సభ్యులు బాష్యం ప్రవీణ్, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, పామూరు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నాసిర్ అహ్మద్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిధులుగా పాల్గొని కోడిపందాలను వీక్షించి పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపచేసే విధంగా కృషి చేయవలసిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందని అయన అన్నారు. సుమారు 900 సంవత్సరాలు గా పల్నాటి వీరాచార ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని వీరాచారవంతులు వారి పట్టు ఆచారాన్ని పోగొట్టుకోకుండా సాంప్రదయబద్ధంగా ఉత్సవాలు కొనసాగిస్తున్నారని అయన అన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు, కరెంటు చార్జీల పెంపుదలను విరమించుకోవాలి : సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 3, పల్నాడు జిల్లా నరసరావుపేట రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం కరెంట్ వినియోగదారులైన ప్రజలకు స్మార్ట్ మీటర్లు బిగించాలను కోవడం గత ప్రభుత్వ విధానాలను అవలంబభించడమే నని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. సోమవారం నాడు పల్నాడు జిల్లా కేంద్రంలోని నరసరావు పేటలో సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ పల్నాడు జిల్లా సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అక్రమ లావాదేవీలతో స్మార్ట్ మీటర్ల ఒప్పందా లను కుదుర్చుకొని గృహాల కరెంటు వినియోగదారులకు ఆ మీటర్లను బిగించాలనే ఆలో చనపై వామపక్షాలు వ్యతిరేకించినప్పుడు ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం కూడా స్మార్ట్ మీటర్లు ఒప్పందాలను వ్యతిరేకించిందని నేడు అదే టిడిపి ప్రభుత్వం ఆ మీటర్ల బిగింపును కొనసాగిస్తుందని గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తున్న టిడిపికి వైసీపీకి తేడా ఏంటి అని ప్రజలు వాపోతున్నారని ఆయన అన్నారు. ఆదానితో సోలార్ ఎనర్జీ ఒప్పందాలను గత వైసిపి ప్రభుత్వం యూనిట్ రు. 2.49 పైసలకు కొనుగోలు ఒప్పందాలు చేసుకుందని ఆనాడు గుజరాత్ రాష్ట్రం సోలార్ ఎనర్జీని ఒక యూనిట్ కు రు. 1.99 పైసలకు మాత్రమే కొనుగోలు చేస్తే 50 పైసలు అదనంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీ కంపెనీలతో ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నందుకు 1750 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ పెద్దల చేతుల్లోకి వెళ్లాయని అమెరికా దేశం కోర్టులలో రెండు కేసులు నమోదైనట్లు కేసులలో జగన్మోహన్ రెడ్డి పేరును ప్రస్తావించి అదానీ తో మాజీ ముఖ్యమంత్రి కలిసిన తర్వాతనే సోలార్ ఎనర్జీ ఒప్పందాలు కుదిరాయి అని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి ఇచ్చిందని ఆయన విమర్శించారు. ఈ ఒప్పందంలో ఇంకా రాష్ట్ర ప్రజలపై లక్ష ఇరవై వేల కోట్ల రూపాయల అవినీతి భారం పడుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చే ముందు కరెంటు చార్జీలు పెంచబోమని ట్రూ అప్ చార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు 15 వేల కోట్ల రూపాయల పైచిలుకు రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ కరెంటు చార్జీలు పెంచుతున్నారని దీనిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ కరెంటు చార్జీలు తగ్గించే వరకు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలు ఆపే వరకు పోరాడుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి 100 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అన్ని గ్రామీణ శాఖలలో పట్టణాలలో నియోజకవర్గాలలో అరుణ పతాకాలు ఆవిష్కరించాలని పార్టీ 100 సంవత్సరాలలో ప్రజల కొరకు చేసిన ప్రజా ఉపయోగ కార్యక్రమాలను వివరించాలని, డిసెంబర్ 10 నుండి కృష్ణాజిల్లా నందిగామలో జరిగే జనసేన క్యాంపులో శిక్షకులు పాల్గొనాలని డిసెంబరు నెలాఖరు లోపు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, తాళ్లూరు బాబురావు, మందపాటి రమణారెడ్డి, మేకపోతు శ్రీనివాస్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, ఏం సుబ్బారావు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కోలా స్వాతి, మహిళా సంఘం చెరుకుపల్లి నిర్మల యువజన సంఘం షేక్ సుభాని, విద్యార్థి సంఘం నాగేశ్వరరావు, బాబురావు, కొమ్మాలపాటి శరత్ చంద్ర, పిన్నబోయిన వెంకటేశ్వర్లు,కె. మల్లికార్జున, ఉప్పలపాటి రంగయ్య, ఎ. పవన్ కుమార్, వైదన వెంకట్, షేక్ చిన సైదా, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల క్యూలైన్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- భక్తులతో మాట్లాడిన టీటీడీ చైర్మన్

- భక్తుల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ

- త్వరలోనే సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 03 టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఇవాళ తిరుమలలో భక్తుల క్యూలైన్లను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి వారి నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "తిరుమలలో సామాన్య భక్తుల క్యూలైన్లను పరిశీలించాను. తొలుత ఏటీజీహెచ్ వద్ద ఉన్న స్లాటెడ్ సర్వదర్శనం ఎంట్రీ వద్ద పరిస్థితులను పరిశీలించాను. అనంతరం నారాయణగిరి షెడ్లను, దివ్యదర్శనం కాంప్లెక్స్ ను పరిశీలించాను. అక్కడ అమలవుతున్న విధానాల గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను. దాంతోపాటే, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్ ను కూడా పరిశీలించి, భక్తుల నుంచి సూచనలు తీసుకున్నాను. త్వరలోనే దర్శన విధానాలపై సమగ్రంగా చర్చిస్తాం. సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాం" అని బీఆర్ నాయుడు వెల్లడించారు.

శబరిమలైకి వెళ్ళిన అయ్యప్ప భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 0 3 విజయనగరం జిల్లా నుండిశబరిమల దర్శనం అనంతరం తిరిగి వస్తూ కంచి సమీపంలో భోజనం కోసం ఆపిన బస్సుబస్సు ప్రక్కనే వంట చేస్తుండగా అకస్మికంగా చెలరేగిన మంటలు మంటలతో పూర్తిగా దగ్ధమైన అయ్యప్ప భక్తుల బస్సు ప్రాణా పాయం నుంచి తప్పించుకున్న అయ్యప్ప భక్తులు

నివాళులర్పించిన గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03 (పామిడి)

పామిడి పట్టణం సంత మార్కెట్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం జరిగి బోయ వెంకటేష్ మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్, గుమ్మనూరు ఈశ్వర్, గుత్తి ఇంచార్జ్, గుమ్మనూరు నారాయణ పామిడి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు వెం కటేష్ మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మ నూరు ఈశ్వర్ మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మరియు గుమ్మ నూరు కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మండల టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 3.పల్నాటి వీరుల ఉత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా కారంపూడిలో నాలుగో రోజైన కోడిపోరు ఘట్టం ముగిసింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ్మూర్తి, కారంపూడి ఎస్సై ప్రారం భించారు. అనంతరం వచ్చిన భక్తులకు పులిహోర పంపిణీ చేయడం జరిగింది.

దివ్యంగులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.

జన సముద్రం న్యూస్ డిసెంబర్3 పుల్లలచెరువు.

దివ్యంగులు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ఇందిరాప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పుల్లల చెరువులోని భవిత కేంద్రంలో ఎంఈవో ఇందిరాప్రసాద్ ఆధ్వర్యంలో విభిన్నప్రతిభావంతుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ర్యాలీ నిర్వహించి,కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ,సమాజంలో దివ్యంగా విద్యార్థులను చిన్న చూపు చూడరాదని ఆమె తెలిపారు. ఐఈఆర్పీ తేజరూపిని మాట్లాడుతూ, సమగ్ర శిక్ష వారు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న అలవెన్సుల గురించి వివరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వ హించి,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎంలు కృపాదానం,,ఉపాధ్యాయులుసాల్మన్,కోటేశ్వరరావు,కీర్తి,కార్యాలయ సిబ్బంది సత్య నారాయణ, సుబ్బారెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే ని, పామిడి ఇంచార్జ్ ని కలిసిన పామిడి టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03 (పామిడి)

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ని తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ని ఆలూరు పట్టణం స్వగృహం నందు వారిని మర్యాద పూర్వ కంగా కలిశారు. పామిడి మండల సమస్యలను గుమ్మనూరు జయరాం కి మరియు గుమ్మ నూరు ఈశ్వర్ కి తెలియజేశారు. నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభా కర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, సీనియర్ నాయకుడు పాటిల్ శ్రీనాథ్ రెడ్డి కలవడం జరిగింది.

డిసెంబర్‌లో పెళ్లి ముహూర్తాల

కాశీనగరం అప్పారావు సర్కిల్, జన సముద్రం న్యూస్ డిసెంబర్ 03

డిసెంబర్ లో పెళ్లిళ్లకు భారీగా శుభ ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు. దీంతో డిసెంబర్ (మార్గశిర)లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఈ నెలలో బలమైన ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. డిసెంబర్ 4, 5, 6, 7, 10, 11, 14, 20, 22, 24, 25 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయని తెలిపారు. ఇక జనవరిలో మంచి ముహూర్తాలు లేవు. జనవరి 31 నుంచి మార్చి 4 వరకు మాఘమాసంలో శు భకార్యాలకు ముహూర్తాలు ఉన్నాయి.

పేదలకు ఇంటి స్థలాలు కేటాయించండి

సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3

పేదల నివాస స్థలాలకై సిపిఐ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర ప్రమీల సిపిఐ మండల నాయకులు కే ఓబులేష్ గణేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రముగా డిసెంబర్ 3 మండలంలోని నామాలగుట్టపై వెలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం మధ్యాహ్నం అయ్యప్ప భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జరుగు సహదేవరెడ్డి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు చెల్లు గంగరాజు, గురు స్వాములు వెంకటేష్, సుధీర్ కుమార్, గంగాధర్ రాజు, బుజ్జి లు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పూజాతి కార్యక్రమాలు నిర్వహించి, అయ్యప్ప మాలధారణ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసం మొదలుకొని సంక్రాంతి వరకు నామాల గుట్టపై దాతల సహకారంతో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్నవారికి మీవంతు సహాయం చెయ్యండి

- కట్టెకోల లక్ష్మణ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలంకు చెందిన నాయకులు కట్టేకోల లక్ష్మన్ మాల సింహ గర్జన ప్రోగ్రాంలో భాగంగా వెళ్ళే సమయంలో సికింద్రాబాద్ మెట్రో స్టేషన్ మెట్ల వద్ద వృద్ధుడు ఆకలితో అలమటిస్తున్నాడని గమనించిన కాట్నపెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోల తారా లక్ష్మణ్ చలించిపోయి వెంటనే అతని చేతిలో ఉన్న బిర్యాని ప్యాకెట్ వారికి ఇచ్చి, కొంత ఉడుత భక్తిగా ఆ వృద్ధునికి సహాయం చేసి వారి దగ్గర ఆశీర్వాదం కూడా తీసుకుని మానవత్వం చాటుకున్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించి వీధుల్లో తిరుగుతూ భిక్షాటన చేసే వారికి సహాయం చెయ్యాలని కట్టెకోల లక్ష్మణ్ అన్నారు.

కాలిన గడ్డివామును, పరిశీలించిన

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03 (పామిడి రూరల్) అనంతపూర్ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటశివుడు యాదవ్ గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం జి.కొట్టల గ్రామాన్ని సందర్శించడం జరిగింది.ఈ గ్రామంలో రెండురోజుల క్రితం జంగం సుదర్శన్ అనే రైతు వరిగడ్డి వాము ను వాకథాయుల వల్ల గడ్డి వాము కాలడం జరిగింది.సంఘటన జరిగిన విధానాన్ని బాధిత రైతు మరియు చుట్టుప్రక్కల రైతులతో జరిగిన విధానాన్ని తెలుసుకొని ప్రభుత్వం ద్వారా రైతుకు నష్టపరిహారం అందేటట్లు చూస్తాను అని వెంకటశివుడు యాదవ్ తెలిపారు.అదేవిధంగా సంబంధిత,తహశీల్దారు ,పోలీస్ లు, జిల్లాకలెక్టర్ లు ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా వుండటానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

300 కుట్టు మిషన్లు ఉచితం, ట్రైనింగ్ ,శిక్షణ సర్టిఫికెట్ ఉచితం

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 0 3 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నయ్ – హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లె కెనరా బ్యాంకు సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ మరియు ఉమెన్స్ ట్రెవ్ ఏపీ ఫౌండేషన్ సేవా ట్రస్ట్ మరియు మహిళ శక్తి ఆర్గనైజేషన్ జాతీయ సేవా ట్రస్ట్ మరియు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సేవా ట్రస్ట్ మరియు ఏపీ పిటిడి డి ఇ ఎ ఐక్యత అనుబంధ ట్రస్టుల ద్వారా నాదెండ్ల చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ అండ్ బోటిక్ సెంటర్ నందు మహిళలకు టైలరింగ్ నందు శిక్షణను అందిస్తూ టైలరింగ్ సెంటర్ వారు నిర్ణయించబడిన శిక్షణ కాలం మొత్తం విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయుటకు మొదటి బ్యాచ్ 30 మందితో ప్రతి బ్యాచ్ నకు 30 మందికి మాత్రమే అవకాశం కలదు డిసెంబర్ నెల 0 4, 05, తారీకు వరకు నమోదు చేయించుకొనుటకు అవకాశం కలదు అలాగే అనుభవజ్ఞులైన మహిళా టైలర్లు ఉద్యోగాల కొరకు నమోదు చేసుకొనుటకు డిసెంబర్ 04,05,చివరి అవకాశం గా తెలిపారు అలాగే కుట్టు మిషన్లు కొనుగోలు చేయదలచిన మహిళలకు ట్రస్ట్ ల సహాయముతో తక్కువ రేటుకు విక్రయించుటకు

ప్రముఖ కంపెనీల ద్వారా టైలరింగ్ సెంటర్ నందు కొనుగోలు చేసుకొను అవకాశం కల్పిస్తున్నట్లు ఉమ్మడి ట్రస్టుల బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొను దలచినవారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755,9030068619,8501005384,8919311024,9441922121,9492861159,9440883354

ప్రభుత్వ అందించే పథకాలు ప్రజలకు

అందేలాచేద్దాం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03 (పామిడి) గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం పరిటాల శ్రీరాములు కళ్యాణమండపం లో ప్రభుత్వ అధికారులు ,సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ అధికారులు అందరూ స్వచ్ఛందంగా పనిచేయాలని నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన నూతన గృహ కల్పన కానీ , కొత్త రేషన్ కార్డులు విషయంలో గాని నూతన పెన్షన్ల విషయంలో గాని ఎటువంటి సమస్య లేకుండా దగ్గరుండి పనిచేయాలని ప్రభుత్వ అధికారులకు మరియు సచివాలయ సిబ్బందికి గుంతకల్లు ఎమ్మెల్యే సూచించడం జరిగింది ఈ సందర్భంగా ఈ ఇళ్ల కేటాయింపులో గాని మరియు కొత్త పెన్షన్ లో అర్హుల విషయంలో గానీ నూతన గృహకల్పన విషయంలో గాని ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన నిర్మొహమాటంగా తనకు తెలియజేయాలని ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిండి 108 అంబులెన్స్ లో ప్రసవించిన మహిళ

జనసముద్రం డిసెంబర్ 03 : డిండి :–108 అంబులెన్స్ లో మహిళ ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో జరిగింది.వివరాల్లోకి వెళితే 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి భాస్కర్ చారి,పైలట్ భీమయ్య తెలిపిన వివరాల ప్రకారం డిండి గ్రామనికి చెందిన బాటిక అంజలి నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో భర్త శివ 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో గర్భిణీ ని ఇంటి నుండి అంబులెన్స్ లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గ మధ్యలో తీవ్రమైన పురిటి నొప్పులతో అంబులెన్స్ లోనే ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్టు వారు తెలిపారు.తల్లి,బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని,చికిత్స నిమిత్తం డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

పామిడి మండలం లో

"టీడీపీ సభ్యత్వం నమోదును" వేగవంతం చేద్దాం

-పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03 (పామిడి)

స్థానిక పామిడి పట్టణంలో ఉన్న టిడిపి కార్యాలయంలో మంగళవారం రోజున పామిడి సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ మరియు మండల కన్వీనర్ ముసలి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, అందరు కలిసి మండలంలోని సభ్యత్వంలో పామిడి మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని గ్రామ టీడీపీ లీడర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వార్డు బూత్ నంబర్లు అందరూ కలిసి సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని ప్రతి కార్యకర్తకి సభ్యత్వం గురించి తెలియజేసి సభ్యత్వం చేయాలని తెలియజేశారు అనుకోని ప్రమాదం జరిగితే... ఆపదలో అండగా నిలిచి ఆదుకునే ఆపన్న హస్తం తెలుగుదేశం పార్టీ. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా రూ.100తో టిడిపి సభ్యత్వం తీసుకుంటే, 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. ఇప్పటికే 60 లక్షలు మందికి పైగా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. మీరూ ఈ కార్యక్రమంలోఎస్సీ ఎస్టీ మేటర్ ఇన్ కమిటీ మెంబర్ ఆర్ రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శిరాజేష్ నాయక్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఆనంద్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 03, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, జి తెలుగు న్యూస్ విలేకరి పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం కొయ్య లగూడెం మండల కమిటీ డిమాండ్ చేసింది ఈమేరకు ఆ పార్టీ మండల కన్వీనర్ శుక్లబోయిన రాంబాబు ఒక ప్రకటన విడుదల చేశారు అందుతున్న సమాచార ప్రకారం జీ తెలుగు న్యూస్ ఛానల్ విలేకరి గతంలో స్థానిక జనసేన సిరి బాలరాజు పై పవన్ మాటపై ఎమ్మెల్యే వసూలుకు దిగాడు అనే వార్తను రాసినందుకు గాను సద రు ఎమ్మెల్యే అనుచరులు కొయ్యలగూడెంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తుందన్నారు పోలీసు ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి దాడి కి పాల్పడిన వారిని ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు దాడి కి గురైన దుర్గాప్రసాద్ వాదన ప్రకారం పోలవరం ఎమ్మెల్యే పై వార్త ప్రచురించినప్పటి నుండి బెదిరింపుకు పాల్పడుతున్నారని సోమవారం రాత్రి మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దారి కాచి కారం జిమ్మీ దాడికి పాల్పడ్డారని తెలుస్తుందని అన్నారు విలేఖరు ప్రచురించిన వార్త అవాసవం అయితేదానిని ఖండించవచ్చునని లేదా ఆ వార్తను వ్యతిరేకిస్తూ వాస్తవాలతో కూడిన మరొక వార్త ఎమ్మెల్యే నుండి ఇవ్వవచ్చునని తెలిపారు రాజ్యాంగాన్ని పాటించాల్సిన ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన ప్రజాప్రతినిధులు ఈ విధంగా వ్యవహరించటం తగదన్నారు ఇది పత్రిక స్వేచ్ఛ గొంతు నొక్కే చర్యగానే చూడాలని తెలిపారు దాడులకు పాల్పడమని దౌర్జన్యాలు చేయమని శాంతి భద్రతలు కాపాడుతామని చెబుతున్న కూటమి ప్రభుత్వం అందులో ఉన్న జనసేన పార్టీ కూడా ఈ వ్యవ హ రంపై ఆలోచించాలని ఇటువంటి దాడులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని రాంబాబు కోరారు.

సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలి

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి మండలం సచివాలయం పనిచేస్తున్న సంక్షేమ విద్యా సహాయకులు (వెల్ఫేర్ అసిస్టెంట్) లు వారి సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో వారికి మంగళవారం వినతి అందజేశారు. వారు మాట్లాడుతూ.. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గా గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నాము అయినా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రమోషన్ ఛానల్ చూపకపోవడం జాబ్ చాటు లేకపోవడం వల్ల సంక్షేమ సహాయకులు ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వానికి మా సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో వారి దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్రమంత్రి

బండి సంజయ్ కి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా కుల జనగణన కంప్లీట్ అవుతే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయి ఎవరేంతో వాళ్లకు అంత వాటా అన్ని రంగాలలో వస్తుంది ఇక రాజకీయ రంగంలో అయితే అణగారిన వర్గాలు ఓబీసీలు అన్ని విధాలుగా నష్టపోయారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు మంచి జరుగుతుంది అని తెలియజేశారు..

మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాథమిక

ఆరోగ్య కేంద్రం (అల్వాల్) నిర్మాణ ప్రగతి పరిశీలన.

మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను అడిషనల్ Collector (Urban Local Bodies) కుమ్ .రాధిక గుప్త, IAS పరిశీలించారు, నిర్మా ణం పురోగతిని సమీక్షిస్తూ, త్వరితగతిన ప్రారంభోత్సవం చేయుటకు అవసరమైన ఏర్పాట్లను చర్చించారు. అదే విధముగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్ ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ తనిఖీకి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ టీ. రఘునాథ్ స్వామి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలని వారిని గతంలో కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద, సాధన, నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జె సి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఎం. ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు.ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.

6 అబద్ధాలు...66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది

బిజెపి నాయకులుఅందెల శ్రీరామ్ యాదవ్

ఎన్నికల ముందు సబితా ఇంద్రారెడ్డి చేసిన శంకుస్థాపన పనులను వెంటనే పూర్తి చేయాలి – అందెల శ్రీరాములు యాదవ్

జనసముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి(డిసెంబర్ 3): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై మంగళవారం మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పత్రికా సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధులు గంగాపురం వెంకట్ రెడ్డి , సునీత రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచిన హామీలు అమలుపరచడం లేదని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు, ఆడపడుచులకు తులం బంగారం, రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ చేయకపోవడం, ఆడబిడ్డలకు నెలకు 2500 రూపాయలు, రైతు భరోసా 15 వేల రూపాయలు, అవ్వ తాతలకు 4000 రూపాయల పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ ఇలా ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని అలాగే ప్రజల తరపున పోరాడుతామని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పై శ్రీరాములు చార్జిషీట్ ను విడుదల చేశారు .ఎలక్షన్ల ముందు హడావిడిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారని, దొంగ జీవోల ద్వారా గ్రీన్ జోన్ ఓపెన్ జోన్ ఎత్తివేస్తామని కాలనీవాసులను నమ్మించి ఓట్లు దండుకున్నారని గుర్తు చేశారు. కుల సంఘాలకు అన్ని మండలాలలో అన్ని మున్సిపాలిటీలో స్థలాలు ఇస్తానని, ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని శంకుస్థాపనలు చేసి నమ్మించి మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు మహేశ్వరం నియోజకవర్గానికి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి జాతీయకి కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్, శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిద్దె సుదర్శన్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ సంతోష్, మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మండల అధ్యక్షులు మాధవచారి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మూర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందుర్తి ప్రభుత్వపాఠశాలకు 2000=01 పూర్వ విద్యార్థులు 20,000 రూపాయల డిపాజిట్ ఆబినందించిన

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3: ప్రధానోపాధ్యాయురాలు జయప్రద ... చిగురుమామిడి మండలం ఇందుర్తి జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల లో చదివిన 2000-01 పూర్వ విద్యార్థులు మంగళవారం రోజున తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఇందుర్తిలో 20వేల రూపాయలు పాఠశాల అకౌంట్లో డిపాజిట్ చేశారు ప్రధానోపాధ్యాయురాలు జయప్రద మాట్లాడుతూ 2000-2001 పూర్వ విద్యార్థులు ఎస్ఎస్ఎస్సి బ్యాచ్ తరపున 20000 రూపాయలను మా పాఠశాల అకౌంట్లో డిపాజిట్ చేసినందుకు విద్యార్థులను అభినందిస్తూ ప్రభుత్వ పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి మెరిట్ స్టూడెంట్ లకు విద్యార్థులు ఆటల పోటీలకు సహాయ సహకారాలు విరి లాగానే అందించాలని కోరారు అనంతరం 2000-2001పూర్వ విద్యార్థి సినియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత నవంబర్ 10న ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఆ రోజే పాఠశాల అభివృద్ధి కోసం అకౌంట్ తీసి మా బ్యాచి తరపున 20వేల రూపాయలను అందజేస్తామని ప్రధానోపాధ్యాయురాలు కి తెలిపిన విధంగానే ఈరోజు పాఠశాల అకౌంట్లో జమ చేయడం జరిగింది మాలాగే అన్ని బ్యాచుల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం గెట్ టు గెదర్ నిర్వహించుకున్నప్పుడల్లా పాఠశాలకు ఆర్థిక సాయం అందజేయాలని కోరుతున్నాను పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు పాఠశాలకు 20 వేల రూపాయలను అందజేసిన పూర్వ విద్యార్థులను అభినందించిన గ్రామస్తులు యువకులు ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు

రసవత్తరంగా మారిన మల్కాజిగిరి రాజకీయాలు

పోటాపోటీ ప్రెస్ మీట్ లతో ఘాటు వ్యాఖ్యలతో పరస్పర విమర్శలు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 03: ప్రతినిధి నిన్న కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని విమర్శించగా మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు మల్కాజిగిరి లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్. ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అనవసరంగా ఎమ్మెల్యే ని విమర్శి స్తున్నారని నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శక్తివం చన లేకుండా కృషి చేస్తున్నారని తెలియజేశారు. మల్కాజిగిరి లో రాజకీయాలు విపరీత ధోరణి లో నడుస్తున్నాయని దయచేసి అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజలు వేసిన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కి సరైన గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రజల కోసం పనిచేస్తుంటే ఆయనపై బురద జల్లుతున్నారని ఇది మంచి సంప్రదాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని అధికారులు గెలిచిన ఎమ్మెల్యే కి సహకారం అందించడంలేదని ఇది మంచి పద్ధతి కాదని అధికారు లను హెచ్చరించారు. నాయకులు పార్టీలకతీతంగా ప్రజల కోసం పోటీ పడి పనిచే యాలి కానీ అభివృద్ధిని అడ్డుకోకూడదని తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతి పక్షంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు ప్రజల కోసం పనిచేయకూడదా ప్రశ్నించారు. ఎవరు అడ్డు కున్నా, తమకు అధికారులు సహకరించకున్నా తాము మాత్రం ప్రజల కోసం పని చేస్తామని ప్రజలకు తెలియజేసారు.

విద్యార్థుల కొరకు స్థలం కేటాయించండి

జన సముద్రం దిన పత్రిక, డిసెంబర్ 3, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర విద్యార్థులకు హాస్టల్ నిర్మాణ వసతి కొరకు 20 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని తాండూర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ తాండూరు మండల ఇంచార్జ్ దాసరి శ్రీనివాస్, అనంతరం వారు మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల నడుస్తుందని ఈ యొక్క పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 440 మంది విద్యార్థులు ఉన్నారని సరైన సదుపాయాలు లేక ఇంటర్ చదివే విద్యార్థులు ఇక్కడ అడ్మిషన్ అయినా 35 మంది చెన్నూరులో చదువుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకురావాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమి పూజ చేశారు. అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లక్షెటి పెటలో సమీకృత గురుకుల పాఠశాల కోరకు భూమి పూజ సైతం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సమీకృత గురుకుల పాఠ శాలలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ జిల్లా కలెక్టర్ అధికారులు చొరవ తీసుకొని ఇంటిగ్రేటెడ్ స్కూల్ తాండూర్ లో ప్రారంభిం చాలని తెలుగు దేశం పార్టీ తరుపున అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు.

రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డ్ సభ్యుడిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నియామకం

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 3 జనసముద్రం న్యూస్

రాష్ట్ర వన్య ప్రాణి సంరక్షణ బోర్డు లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు చోటు దక్కింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మెన్ గా, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వైస్ ఛైర్మెన్ గా ఉన్న ఈ కమిటీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వ%శీ% ఉత్తర్వులు జారిచేసింది.కమిటీలో మరో ముగ్గురు ఎమ్మెల్యే లను సభ్యులుగా నియమించారు. మూడు సంవత్సరాల పాటు ఈ కమిటీ కొన సాగుతుంది.సభ్యులకు ప్రభుత్వం టిఎ, డిఎ ఇతర భత్యాలు కల్పిస్తుంది.వన్య ప్రాణి సంరక్షణకు ఈ బోర్డు ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసే బాధ్యత కలిగి ఉంటుంది. కమిటీలో మరో ముగ్గురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ తో మరో పాటు పన్నెండు మంది రాష్ట్ర స్థాయి ఉన్నతా ధికారులు కూడ సభ్యులు గా ఉంటారు. కవ్వాళ టైగర్ జోన్ పరిధిలో ఉన్న ఖానాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను ఈ కమిటీలో చోటు దక్కడంతో ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి. వన్యాప్రాణి సంరక్షణ బోర్డు సభ్యుడిగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నియామకం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

అమరవీరుడు శ్రీకాంతచారికి ఘన నివాళులు

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3:

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద విశ్వ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారుసంఘం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీరుగారి పోతున్న సమయాన స్వరాష్ట్ర సాధన కొరకై మండే అగ్ని కనికై జై తెలంగాణ అంటూ నినాదిస్తూ యావత్ తెలంగాణను నిద్రలేపి అందరిలో పోరాట స్ఫూర్తిని నింపిన శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని, వర్ధంతి మరియు జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో శ్రీకాంత్ చారి విగ్రహ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తోపాటు ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, కార్యదర్శి కందుకూరి శ్రీనివాసచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు పోలోజు సదాచారి, విశ్వబ్రాహ్మణ నాయకులు అనువోజు చిరంజీవి, వడ్లూరి నరేష్, చొప్పదండి అభిషేక్, పోలోజు కుమారస్వామి, చొప్పదండి శ్రీనివాస్ బహుజన నాయకులు కుతాడి కొమురయ్య, పెనుకుల తిరుపతి, నిలిగొండ కిషన్, గందె రాములు, కాశవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

బాలికల పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగ జరుపుకున్నారు-:జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 3

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాలికల పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా మంగళవారం రోజున జన్నారం పట్టణంలోని బాలికల పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జన్నారం ఎంఈఓ విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు, హెచ్ఎం, ఉపాధ్యా యులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి 15వ వర్ధంతి-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రాల న్యూస్ డిసెంబర్ 3 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అఖిల భారత విశ్వ కర్మ సంగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావము కోసం ప్రాణాలర్పించిన కాసోజ్ శ్రీకాంతచారి 15వ వర్ధంతి ఘనంగా జరిపారు. మంగళవారం మధ్యాహ్నం జన్నారం పట్టణ కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం వారు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంత్ చారి ఆత్మబలదానం చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 6 గ్యారంటీల గారడి ఆరు అబద్ధాలు 66 మోసాలు -రచ్చ శ్రీనివాస్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.03)
జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆలేరులో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీలు 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని, వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వలేదని,రైతులకు రైతు భరోసా,రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద 2500 కళ్యాణ లక్ష్మి తులం బంగారం,ఇవ్వకుండా సంవత్సర కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల విద్యార్థులు ఆస్వస్తతకు గురై కొందరు ఆత్మ హత్యలు చేసుకుంటే కాపాడలేని దుస్తితి కరువైందని అన్నారు.ఆలేరు పట్టణం లో 30 పడకల ఆస్పత్రి ని వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తామన్నారు, అలేరును రెవెన్యూ డివిజన్ గా చేస్తామన్నారు.రైల్వే అండర్ పాస్ హామిని వంద రోజుల్లో చేస్తామన్నారని చెప్పి చెయ్యలేదని రచ్చ శ్రీనివాస్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు,ఉపాధ్యక్షులు పత్తి రాజు,అయిలి సందీప్,జిల్లా నాయకులు బడుగు జహంగీర్,సముద్రాల శ్రీనివాస్,మల్రెడ్డి నరసింహారెడ్డి,పసునూరి వీరేశం,పట్టణ కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్,ద్వారపు రమణ,పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ,పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎగ్గిడి సంపత్,బీజేవైఎం నాయకులు కంతుల శంకర్,మైదం భాస్కర్,పాశికంటి సంపత్,సాయిబాబా సోషల్ మీడియా కన్వినర్ కటకం వెంకటేష్,సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ,పత్తి రాములు మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణులను నియమించండి

- హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహకు సామాజికవేత్త వెంకట్ వినతి
- త్వరలో కార్డియాలజిస్టులను నియమిస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి హామీ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)
హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో సమస్యలపై ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తన గళం వినిపిస్తున్నారు. సెగ్మెంట్ పరిధిలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తూనే ప్రభుత్వాల పరంగా చేయాల్సిన విషయాలపై సామాజికవేత్త తన వాయిస్ వినిపిస్తున్నారు.

ప్రజలపక్షాన ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ.. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. ఇటీవల జమ్మికుంట సివిల్ హాస్పిటల్ ను సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వాకబు చేశారు

టీజేయు బీబీనగర్ మండల అధ్యక్షునిగా రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జలసముద్రం న్యూస్ బీబీనగర్ మండల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులుగా రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం జరిగినమండల సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజా ఫజియోద్దీన్,పాల్గొని వారికి నియామక పత్రాన్ని అందజెశారు.అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వారిలో ఉపాధ్యక్షులుగా బక్కన్న నరసింహ,ప్రధాన కార్యదర్శిగా మంచాల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా సంకూరి మహిపాల్,కోశాధికారిగా మూర్తిగళ్ళ శివకృష్ణ,కార్యవర్గ సభ్యులుగాకొంతంకొండల్‌రెడ్డి తదితరులు ఎన్నుకున్నారు.

పేద కుటుంబానికి చేయూత

జలసముద్రం న్యూస్,డిసెంబర్.03,
భీమారం గ్రామానికి చెందిన వడ్లకొండ చిన్న పోశం తల్లి కొద్ది రోజుల క్రితం మృతి చెందింది పేద కుటుంబానికి చెందిన వడ్లకొండ చిన్న పోశం పరిస్థితిని భీమారం మండల బిఆర్ఎస్ నాయకులు జి.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ దృష్టికి తీసుకుపోగా వారి వంతుగా క్వింటాల్ బియ్యం వడ్లకొండ చిన్న పోశం కుటుంబ సభ్యులకు మంగళవారం రోజున భీమారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుడిమల్ల వెంకటేశ్వర్లు దుర్గం లాజర్ జలంపల్లి తిరుపతి సుంకరి భూమేష్ సుంకరి గోపాల్ చెవుల మహేందర్ వడ్లకొండ పవన్ పాల్గొన్నారు

ప్రత్యేక పూజలు నిర్వహించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.03,నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని యాపగాని తండా గ్రామంలో శ్రీ ఎల్లమ్మ,దుర్గమ్మ,ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎర్రబెట్టి తండా మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,మాజీమండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జక్కినగేష్,బద్ధం శేఖర్ రెడ్డి,జక్కి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

జలసముద్రం న్యూస్,డిసెంబర్.03,
జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తిరాజ్ కుమార్ గత కొద్ది రోజుల క్రితం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ కోసం తీసిన గుంతలో పడి మృతి చెందాడు నిరుపేద కుటుంబానికి చెందిన చిప్పకుర్తి రాజ్ కుమార్ పరిస్థితినిచెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సింగరేణి సిఎండి బలరాం నాయక్ దృష్టికి తీసుకుపోగా వారు సింగరేణి సంస్థ తరఫున బాధిత కుటుంబానికి 15 లక్షల రూపాయల సాయం చేయడానికి ముందుకు వచ్చారు మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి టేకుమట్ల గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో జైపూర్ మండల అధికారులు జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

పులివెందుల,కడప,కుప్పం వంటి నియోజకవర్గాలను మరిపించే స్థాయిలో హుస్నాబాద్

- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మరియు సుధారీకరణలో అద్భుతం.
- పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ్యులుగా ఎన్నికై మొదటి సంవత్సరంలోనే కనులవిందుగా అభివృద్ధి పనులు.
- కష్టజీవి పేద ప్రజలకు నిత్యం అండగా మంత్రి పొన్నం ప్రభాకర్.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబెర్3. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ్యులుగా ఎన్నికై మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న.శుభ సందర్భముగా హార్దిక శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర సాధకులు బహుజన మహానిలు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ్యులు ఎం ఎల్ ఏ. మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మేము మా అదృష్టముగా భావించుచున్నాం హుస్నాబాద్ నియోజకవర్గం లోని మూడు జిల్లాలు కరిమినగర్ హనుమకొండ సిద్దిపేట ఏడు మండలాలు హుస్నాబాద్ కోహెడ అక్కన్నపేట చిగురుమామిడి

సైదాపూర్. భీమదేవరపల్లి ఎల్కతుర్తి కాన్స్టెన్సీ ప్రజల అదృష్టం.గతంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి లేని పట్టింపు లేని ప్రభుత్వ చర్యల వలన హుస్నాబాద్ నియోజకవర్గ ఉన్నట్లు కూడా ప్రజలకు తెలియకుండా ఉండేది.కాని నేడు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకత కలిగిన పులివెందుల కడప కుప్పం వంటి నియోజకవర్గాలను మరిపించే స్థాయిలో భారత దేశంలోనే చెప్పుకోదగ్గ ప్రత్యేకత కలిగిన అభివృద్ధికి కేంద్రముగా పర్యాటక ప్రత్యేకతకుచూడటానికిచూడముచ్చటేసేసుందరికరణలో ఆకర్షణీయమైనది మన హుస్నాబాద్ నియోజకవర్గము అతి త్వరలో కాబోతుంది దీనిని వీక్షిస్తున్న తెలుగు రాష్ట్రాలప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పొన్నము ప్రభాకర్ గెలిచిన జనవరి నెలలో ఎల్కతుర్తి మండలానికిరూ 9 కోట్ల 54 లక్షల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడం జరిగింది.కస్తూర్బా హాస్టల్ ఎలుకతుర్తి మూడు కోట్ల 24 లక్షలు మంజూరు చేశారు కోతులు నడవ ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి మూడు కోట్ల 50 లక్షలు మంజూరు వచ్చి ఉన్నది.కూడా ఎల్కతుర్తి సెంటర్ లైటింగ్ కొరకు.కోటి 53 మూడు లక్షలు కేటాయించారు. రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించడం జరిగింది ఇంకా అభివృద్ధి పనులు వాటికి కేటాయించిన నిధులు చాలా ఉన్నవి వీటిని మొత్తం ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగబోయే మొదటి సంవత్సరం ప్రజాపాలన ఉత్సవాల్లో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నిధులను చేసిన పనులను చేయబోయే పనులను బహిర్గతపరిచి ప్రజలకు తెలియపరుస్తము శనిగరపు స్వరూప జిల్లా మహిళ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి.

శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలి

- శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.
- శంతన్ రామరాజు,తెలంగాణ ఉద్యమనాయకులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3
మహాబూబాబాద్ పట్టణ పరిధిలో అమరవీరుల స్తూపం,మానుకోట.
శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాంతాచారి 14వ. వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నాడు స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధరమ్ సోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు,

న్యాయవాది దర్శనం రామకృష్ణ, గుగులోత్ రాములు నాయక్ లు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసిరెండునిమిషాలు మౌనం పాటించారు అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కనకనలాడే నిప్పుని ముద్దాడిన శ్రీకాంతాచారి బలిదానాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగానిర్వహిస్తేబాగుంటుందనిసూచించారు. అయితే శ్రీకాంతాచారి లాంటి ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులను గతప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వాపోయారు. ఉద్యమం వల్ల ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయిన వారిని పక్కకు పెట్టి తెలంగాణ ద్రోహులను అందలమెక్కించిన ఘనత గత ప్రభుత్వానిదని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఉద్యమకారులకు సంపూర్ణ మైన విశ్వాసం ఉందని, ప్రకటించిన 250గజాల ఇంటి జాగను సత్వరమే అందించాలని కోరారు. చాలామంది ఉద్యమకారులు వయస్సుమీదపడి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఏదేమైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఘనత కంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో తొలిదశ మలిదశ ఉద్యమకారుడు గుంజే హన్మంతు, బంజెర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే ఎమ్మెల్యే పదవి

- ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాను
- నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాను
- చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఎమ్మెల్యేగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించినఎమ్మెల్యేమేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించాను. ఎన్నికల హామీల్లో భాగంగాఇచ్చినహామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నాము.
చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించాము. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. వర్ధకాల్వపై ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గంలోని 27వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలోనే

ప్రారంభిస్తాము. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి చొప్పదండి నియోజకవర్గంలో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా ఒప్పుకున్నారు.
చొప్పదండి నియోజకవర్గంలో త్వరలోనే డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తాము. గత పాలకులు రామడుగు బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలేయడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. భూములు కోల్పోయిన రైతులను ఒప్పించి బ్రిడ్జి పనులనుపూర్తిచేసి రాకపోకలను పునరుద్ధరించాము. నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయడానికి ఏర్పాట్లు చేశాము. చొప్పదండి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. రోడ్లను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయించాము. చొప్పదండి మండల కేంద్రం నుండి రామడుగు మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశాము. పూడూర్ నుండి కొడిమ్యాల, రోడ్డు పనులను పునరుద్ధరించాం. రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకురోడ్డు పనులకు శంకుస్థాపన చేశాము.
గర్శకుర్తి నుండి కాసారం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.
ఆర్నకొండ నుండి మల్యాల వరకు, చిట్యాల పల్లి, కోట్ల నరసింహులపల్లి, ముప్పిడి నరసయ్య పల్లి, కిష్టాపూర్, కోనాపూర్, మల్యాల నుండి గుడిపేట వరకు పనులు పూర్తి చేస్తాము. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది. చొప్పదండి నియోజకవర్గంలోని రైతాంగానికి 250 కోట్ల రుణమాఫీ జరిగింది. సాంకేతిక కారణాలు ఉంటే తప్ప ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించింది. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. గత టిఆర్ఎస్ బిజెపి పాలనలో వెయ్యి రూపాయలకు పెంచిన సిలిండర్ ధరను తగ్గించి 500 ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోంది. చొప్పదండి నియోజకవర్గం ప్రజల సహకారంతో సభ్యునిగా విజయం సాధించడానికి సహకరించిన ప్రతిఒక్కరికిపేరుపేరునాకృతజ్ఞతలుతెలియజేస్తున్నాం .ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నిరజ, చొప్పదండి, రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్, బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్ చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్ ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పురుమల్ల మనోహర్ చిలువేరీ నారాయణ దొంగ ఆనంద రెడ్డి వన్నెల రమణారెడ్డి పుల్కం నరసయ్య బండపల్లి యాదగిరి జాగిరపు శ్రీనివాస్ రెడ్డి సత్తు కనకయ్య రామిడి రాజిరెడ్డి రోమాల రమేష్ దోర్నాల శ్రీనివాసరెడ్డి రుద్ర మల్లేశం తోట మల్లారెడ్డి దుబ్బాసి బుచ్చయ్య తోట కరుణాకర్ వేములభాస్కర్‌తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పర్యటనకు వచ్చిన విద్యా కమిషన్ సభ్యుడు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3
మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్క ను అందచేశారు. అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి, వసతి గృహం లో అందుతున్న సేవలు, చదువు, వసతుల వివరాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు.
వసతి గృహం లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్,

వంటగది,తరగతిగదులను,పరిసరాలనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి

నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ సి ఓ లు, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లు తదితరులు ఉన్నారు.

బూర్గంపహాడ్ మండలంలో...ప్రత్యేక పశువైద్య శిబిరాలు

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 03 (భద్రాచలం): పశు వైద్య సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకు, పి.వి. నర్సింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, మామునూరి, వరంగల్ జిల్లా, పశు సంవర్ధక శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడు రోజుల ప్రత్యేక పశువైద్య శిబిరాలు ది. 01-12-2024 నుండి 07-12-2024 వరకు నిర్వహించనున్నట్లుఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాఎవంశీకృష్ణ, డాఎరాజశ్రీ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి, మోతే గ్రామాలలో పశు వైద్యశిబిరాలనునిర్వహించడం జరిగింది. శిబిరాలలో నిష్ణాతులైన పశు వైద్య కళాశాల అధ్యాపక బృందం, పశు వైద్యాధికారులు, పశు వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. రైతులకు పెరటి కోళ్ళ పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేళకువలు, పశువుల పోషణలలో పాటించవలసిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మంగళవారం శిబిరంలో 42 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల చికిత్స, 31 జీవాలకు చూడి నిర్ధారణ పరీక్షలు, 95 పశువులకు సాధారణ వైద్యం, 11 పశువులకు శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. 630 కోళ్ళకు చికిత్స,500గొర్రెలు,మేకలకు నీలి నాలుక టీకాలను అందించడం జరిగింది. ఈ శిబిరాలలో పశు వైద్య కళాశాల బృందం డా. అమృత్ కుమార్, డా. సురేష్,డా.లతా, డా. అశోక్, డా. హనుమంతరావు, డా. అలెగ్జాండర్, డా.వంశీ కృష్ణ, డాఎ రాజశ్రీ, డా.శ్రీనివాస్, డా. రమేష్, డా.శివజ్యోతి, డా. రామిరెడ్డి, డా.ఎతేజ, డా.అరుణ, డా.యశస్విసితో పాటు 36 పశు వైద్య కళాశాల విద్యార్థులు, పశు సంవర్ధకశాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బృందం, అసిస్టెంట్ డైరెక్టర్- పాల్వంచ, డాఎ సత్య ప్రకాశ్, డా. శిరీష, డా.బాలకృష్ణ, డా. సరస్వతి, అసిస్టెంట్ డైరెక్టర్భద్రాచలం,డా.ఠాగూర్, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం ఖఘుఢలా వెలిగిన శ్రీకాంత్ చారి వీర మరణం మరవలేనిది

ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 3
జనసముద్రం న్యూస్

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం నిలువెత్తున నిప్పురవ్వై వెలిగిన శ్రీకాంత్ చారి మరణం తెలంగాణ ప్రజలు మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఉన్నంతవరకు తెలంగాణ మరువబోదని మలిదశ ఉద్యమ తెలంగాణ ఉద్యమకారులు అన్నారు.జన్నారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ విగ్రహం ముందు శ్రీకాంత్చారిచిత్రపటానికి పూలమాలలు వేసి యువకులు నాయకులు ప్రజలు కులమత బేదాలకు అతీతంగా నివాళ్లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కనికరపు ప్రభంజన్ ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గోలి చందు నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు మర్రిపల్లి అంజన్న. సత్తన్నా. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు పురుషోత్తం. శనిగారపు అరుణ్ కుమార్ ఎండి ఆరి ఫ్ బచ్చల లక్ష్మణ్, రాజు ముంజం అంజి తదితరులు ఉద్యమ పోరాట యోధులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు కు ఎండీ ఇల్యాస్ అన్నదానం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి మండలం అనంతరం గ్రామం లో కుల మతాల కు అతీతంగా ఎండీ ఇల్యాస్ గారి ఆధ్వర్యంలో అన్నదానం మరియు స్వాముల కు బట్టలు పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడు తు అన్ని ధనాల కన్నా అన్న ధనం గుప్పది అని తెలిపారు మరియు స్వాముల అన్న ధనం చెయ్యడం సంతోషం గా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం గురుస్వామి సుధామోహన్ రెడ్డి, నరేందర్ ,భాస్కర్ రెడ్డి, పాండు, సోమయ్య, నరేందర్ రెడ్డి, రవికుమార్ స్వాములు. అర్జున్ . మహేందర్.తదితరులు పాల్గున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పెదల పాలిట వరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 03

అమనగల్లు పట్టణంలోని మేడిగడ్డ తాండ కు చెందిన అనిత కు మంజూరైన 60000 వేల రూ"ల సీఎం సహాయ నిధి చెక్కును బాధితురాలి తరపున గ్రామస్థుడు అయిన విజయ్ రాథోడ్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మాట్లాడుతూ. నిరుపేద కుటుంబాలకు పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి . అన్నారు చేయూతనిస్తూ, ప్రజా రోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ. పార్టీ అధ్యక్షుడు జగన్.బిచ్య నాయక్.మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి. మెకానిక్ బాబా.కృష్ణ. అలీం.మహేష్.శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం న్యూస్, డిసెంబర్ 03

కూకట్ పల్లి నియోజక వర్గంలోని కే.పి.హెచ్.బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను , వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. జిహెచ్ఎంసి వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు వీలైతే రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్ ను అందిస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ యేబూషి రామస్వామి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పాడి కౌశిక్ రెడ్డి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)

హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట పట్టణంలో మాజీ ఎంపీపీ మరియు విద్యోదయ స్కూల్ చైర్మన్ యేబూషి రామస్వామి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన కుటుంబసభ్యులను కలిసి ఓదార్చుతూ, వారి బాధలో తన సహానుభూతిని వ్యక్తం చేశారు.

రామస్వామి ప్రజాసేవలో అచంచలమైన కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన మృతి అనేది అపూర్వ లోటు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ ఫైల్స్ బహుకరణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 03,

ఈరోజు 2024 డిఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పిఎస్ నారాయణపురం ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ సూరి గారు బహుకరించిన సర్టిఫికెట్ ఫైల్స్ ను టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల నాయకత్వం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అను మోలు కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు టి రత్తమ్మ జిల్లా కమిటీ సభ్యులు నంద్రు వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు దొండపాటి రమేష్ జి శ్రీనివాస్ పుల్లా చారి కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు

బాలానగర్ లో జరిగిన 18'వ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి

కూకట్ పల్లి, ప్రతినిధి,జనసముద్రం న్యూస్, డిసెంబర్ 03

బాలానగర్ వాస్తవ్యులు బాలింగ్ దశరథ్ ముదిరాజ్ బాలింగ్ రాము ముదిరాజ్ సోదరులు నిర్వహించిన 18'వ మహా పడిపూజ మహోత్సవం భారీ ఎత్తున నిర్వహించారు,వారిఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు పడిపూజ కార్యక్రమంలో పాల్గొని, అయ్యప్ప స్వామి భజన ఆటపాటలతో స్వామివారిని స్వాగతించి, ఘనంగా భక్తిశ్రద్ధలతో స్వామి వారి పూజా చేసుకున్నారు, పూజ అనంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించి అయ్యప్పస్వామి దివ్యదర్శనమును గావించారు, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు ని బలింగ్ సోదరులు ఘనంగా సన్మానించారు.

ఐక్యమత్యంతో పోరాడి మనకు దక్కాల్సిన హక్కులను సాధించుకోవాలి వేద పండితులు.. బ్రహ్మశ్రీ మోహనా చార్యులు

కూకట్ పల్లి, ప్రతినిధి
జనసముద్రం న్యూస్,
డిసెంబర్ 03

అన్నిరంగాల్లోనూఅసమానతలు ఎదుర్కుంటున్న విశ్వకర్మలు జాతీయ స్థాయిలో, ఐక్యమత్యంగా పోరాడి మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని అన్నారు, వేద పండితులు బ్రహ్మర్షి మోహనా చార్యులు అన్నారు, కూకట్ పల్లి విశ్వకర్మ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో,కవి గాయకుడు దరువు అంజన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనా చార్యులు మాట్లాడుతూ, విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదు,విశ్వానికి మూలం విశ్వకర్మ అని తెలుపుతూ, విశ్వకర్మ నాటి ద్వారకా నిర్మాణం నుండి ప్రతి నిర్మాణంలో ను విశ్వకర్మ నే మూలకర్త అని, అలాంటి విశ్వకర్మలకు, సామాజికంగా,రాజకీయంగా ప్రతి అంశంలోనూ అన్యాయం జరుగుతూ వస్తుందని,శతాబ్దాల కింద పైస ఖర్చు పెడితే ఎకరాల స్థలం లభించే ఆరోజుల్లో,విశ్వకర్మ పేరు నిలుపుకోవడానికి వేల రూపాయలు ఖర్చు చేసి కోర్టులో కేసు లు కొట్లాడాల్సిన పరిస్థితి మనకు ఎదురైందని, అన్ని రంగాల్లోనూ అసమానతలు ఎదుర్కుంటున్న మనం జాతీయ స్థాయిలో ఏకమై మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని,అందుకు మనమంతా ఏకమవ్వాలని అందుకు నేను ముందుంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో,ఆలయ చైర్మన్ హనుమంత చారి,అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శి మనోహర్ చారి,తిరుపతి చారి,భిక్షపతి చారి,శ్రీశైలం చారి, విశ్వకర్మ విజ్ఞాన సమితి అధ్యక్షుడు వెంకటాచారి, ప్రముఖ చారి, కనకా చారి, శివాజీ, వెంకటరమణ, గోవిందా చారి,రమణా చారి,బాగవంతా చారి, నర్సయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

అత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు కొరకై వినతి పత్రం అందేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ లేక మండల ప్రజలు(రోగులు) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారికీ వినతి పత్రం అంధేయడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నియోజవర్గంలో మొదటిగా ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు కట్టేకోల హన్మంతు,భాషాబోయిన పాపయ్య, మామిడి మోహన్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య,ఎద్దు వెంకన్న,తవిటీవెంకటేశ్వర్లు,కానుకుంట్లయాదగిరి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, నాతి రాము,దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు

పోయిన ఫోన్ ని పట్టుకొని భాదితుడికి అప్పగించిన పోలీసులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి బొల్లెపల్లి గ్రామము నుంచి భువనగిరి వెళ్తున్నా క్రమమున మొబైల్ పోయింది అతని పేరు గడ్డమేధి వీరాస్వామి R/O బొల్లాపల్లి అనే అతని మొబైల్స్ వారికి వెతికి ఇవ్వడం జరిగింది. ఆ మొబైల్ , సాంసంగ్ అట్టి మొబైల్ కాస్ట్ 21,999 మొబైల్ పోవడంతో భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాధు ఇవ్వగా వీళ్ళ మొబైల్ వివరాలు సీఈఐఆర్పోర్టల్ లో నమోదు చేసి ఐఎంఈఐనంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్ ఆచూకీ కనిపెట్టి భాదితుడికి అతని మొబైల్ ని భువనగిరి రూరల్ పోలీసులు అప్పగించారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుళ్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ సీఐ వి.సంతోష్ కుమార్ అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐవివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు.

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ వాతావరణ పవన సూచిక ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవగాహన కార్యక్రమం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చింతపల్లి గ్రామంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని,విద్యార్థుల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో వారి వారి నైపుణ్యాలను వెలికి తీస్తూ వారిని ఆ వృత్తిలో రాణించే విధంగా తమ వంతు చేయూత మన్నించుటలో భాగంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలు ఎలా చేశారనే దాని గురించి క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుండి క్రియేటివ్ క్లబ్ సంబంధించిన బృందం రమేశ్వర గిరి,శ్రావణ విజిటింగ్ చేసి పిల్లలతో మాట్లాడుతూ వివిధ రకాల సైన్స్ గురించి పరిశీలించి అవగాహన కల్పించారు.స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నాయక్ ఈ స్వచ్ఛంద సంస్థ చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని తిలకించి పిల్లలకు వివిధ రకాల అవగాహన కల్పిస్తున్నారని అభినందించారు.క్రియేటివ్ క్లబ్ టీం లీడర్స్ తాటి మల్లయ్య,శ్రీహరి సింగు మరియు పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు, పిల్లలు వారి యొక్క అభిప్రాయాన్ని మాటల్లో వర్ణించ లేక పోయారని,ఇలాంటి ఎక్స్పెర్మెంట్స్ మేము ఎప్పుడు ఎక్కడ చూడలేదని,టీవీలలో,పేపర్లో చూడడం తప్ప మేము ఎప్పుడూ ఇలా చేయలేదని,క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్ పిల్లలు చేస్తుంటే మాకు చాలా ఎక్సైట్మెంట్ గా అనిపించిందని ఇలాంటి రకరకాల ఎక్స్పరిమెంట్స్ మాకు ఎప్పుడు నేర్పిస్తూ ఉండాలని పిల్లలు కోరుకున్నట్లు జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

ఆదరణ సేవ ఫౌండేషన్ కి బియ్యం సరుకులు వితరణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 03, మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో విజయవాడ వాస్తవ్యులు దొడ్డ గోపాల్ రావు భారతి గార్ల కుమారుడు వెంకటేష్ గారి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి బియ్యం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది
ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం సరుకులు అందజేసిన గోపాల్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు వెంకటేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాసరావు దాచేపల్లి ముత్యాలరావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు కోనా సుబ్బారావు చలువాది చిన్న కృష్ణమూర్తి కొల్ల శ్రీనివాస్ రావు గార్లు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి: ఆత్రం సుగుణక్క, కొక్కిరాల విశ్వప్రసాద్ రావు

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 3 జనసముద్రం న్యూస్

జైనూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క,కొమరంభీం డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నారు.జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ నెల 9న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా జై నూర్ మండలకేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలతోపాటు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని
ఈ కార్యక్రమానికి లింగాపూర్, సిర్పూర్ (U), జైనూర్ మండలాల కార్యకర్తలు,అభిమానులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడేత విశ్వనాద్, మూడు మండలాల అధ్యక్షులు, షైక్ ముఖిద్, లోకేందర్, గోవింద్ రావ్, నాయకులు శేక్కు, ప్రకాష్, రషీద, గంగారం, కృష్ణ, తదితరులు పాల్గొనారు.

జీవన సాఫల్య పురస్కారం పొందటం అభినందనియం డా :పృథ్వి, సి ఎచ్ ఓ. వి వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 03, ఒక వై పు వృత్తి ధర్మన్ని పాటిస్తూ మరో వై పు వివిధ సామాజిక సేవలు చేస్తూ ప్రధాన ము గా హెచ్ ఐ వి/ఎయిడ్స్పై తన ద ఐ నా శైలి లో అవగాహన, బాధితుల కూ సహాయం చేపించట అభినందననియం అని పీహెచ్ సి దెందుకు రు వైద్య లు డా పృథ్వి రాజ్ నాయక్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసెర్ వడ్ల ముడి వెంకటేశ్వర్లు అన్నారు మంగళవారం మండలం పరిధి లో పీహెచ్ సి దెందుకు రు లో నెల నెల నిర్వహించే ఆశ కార్య కర్తల వర్క్ రివ్యూ సమావేశం లో ఇటీవల మధిర టౌన్ లో పీ. వి. ఆర్ మరియు యెస్, పీవీర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో వివిధ సామజిక సేవకు లు తో పాటు ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర)ఆరోగ్య పరి వేక్ష కుడు లంకా కొండ య్య కూ జీవన సా ఫల్య పురస్కామ్ అందుకున్న సందర్భంగా పీహెచ్ సివైద్య అధికారి మరియు వివిధ క్యాడర్ ఆరోగ్య సిబ్బంది కొండ య్య ను దుస్సాలువ లు పుష్ప గుచ్ఛా లు బొకే లు తో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్, డాక్టర్ మాట్లాడు తూ కొండ య్య గారి సేవాలు ఆరోగ్య శాఖ లో గాని సామాజిక సేవా లో గాని ప్రజల్లో కీ చొచ్చు కూ పోయి ప్రజలు కూ ఆరోగ్య సేవలు తో పాటు పేద రోగులకు తన వంతు గా దాతలు ద్వారా సహాయం చేపించటం అభినందనియం అని అన్నారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ లు గోవింద్, సుబ్బలక్ష్మి, సరోజినీ, టీ యన్ జీ ఓ మధిర మండలం ప్రసిడెంట్ గుర్రం శ్రీనివాస్ వైస్ ప్రసిడెంట్ సుబ్బలక్ష్మి టీ యన్ జీ ఓ సభ్యులు యల్ టీ శ్రీనివాస్ (టీ యన్ ఓ తరుపున కొండ య్య కూ సన్మానం చేసి నారు)ఆశ ఫెసిలిటెటర్ వి విజయకుమారి. పీహెచ్ సి నరషింగ్ ఆఫీస్ ర్ లు ఏ యన్ యం లు హెల్త్ అసిస్టెంట్ లు ఫార్మసీసిస్ట్ ఆశ కార్యకర్తలు పాల్గొని కొండయ్య కూ అభినందనలు తెలిపినారు.

అమరుడు శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది
-ఎస్ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 3:
మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14 వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఏం రవి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు, చంద్ర ప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బాదితునికి అందజేత

మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం డిసెంబర్ 3:
గంగారం గ్రామానికి చెందిన ఈక వీరాస్వామి భాగ్యలక్ష్మి ల కుమారుడు ఈక మహేందర్ గత కొన్ని నెలల క్రితం అపెండిక్స్ ఆపరేషన్ జరిగింది పేద కుటుంబానికి చెందిన వీరికి మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఆదేశాలతో మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు చూచనల మేరకు ఈ రోజు 60000 రూపాయల చెక్కును అందచేసిన గంగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూర్కా యాదగిరి పర్శాక వీరాస్వామి సాంబయ్య.సుధాకర్ మెంతినీ సురేష్ తదితరులు పాల్గొన్నారు

ముగ్గురు హెచ్‌బి నేరస్థులను కూకట్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు
కూకట్‌పల్లి పోలీసులు, సీసీఎస్ బాలానగర్ జోన్ మద్దతుతో ముగ్గురు ఇంటి దొంగలను అరెస్టు చేశారు.

కూకట్ పల్లి, ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 03 CCTV ఫుటేజీని ఉపయోగించి మరియు తప్పించుకునే మార్గంలో 200 కెమెరాలను విశ్లేషించి, వారు సుమారు ?50 లక్షల విలువైన దొంగిలించబడిన వస్తువులతో కూడిన ఆస్తి నేరాలను గుర్తించారు.

కేసు వివరాలు:
ఫిర్యాదుదారు పేరు: శ్రీ సీతా ప్యాలెస్, జయనగర్, కూకట్‌పల్లిలో నివాసముంటున్న శ్రీ కమానీ మధుసూధన్ రావు, వయస్సు 57, ఒక వ్యాపారి ఫిర్యాదు చేశారు.

28.11.2024న, ఫిర్యాదుదారుడు కమాని మధుసూధన్‌రావు సాయంత్రం 5:00 గంటలకు తన ఇంటికి తాళం వేసి, ఇటీవలే బిడ్డకు జన్మనిచ్చిన తన పెద్ద కుమార్తెతో కలిసి మియాపూర్‌కు బయలుదేరాడు. 29.11.2024 ఉదయం 8:00 గంటలకు, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ ఇంటి తలుపు తాళం వేసి ఉండటాన్ని గమనించి ఫిర్యాదుదారు డ్రైవర్ అతనికి సమాచారం అందించాడు. తిరిగి వచ్చిన తర్వాత, ఫిర్యాదుదారు తాళం పగులగొట్టి, పడకగదిని దోచుకుని, కిందివి చోరీకి గురైనట్లు గుర్తించారు.

అరెస్టయిన వ్యక్తులు:
A1. సంపంగి లక్ష్మణ్, S/o ప్యారయ్య, వయస్సు:44 సంవత్సరాలు, Occ: కారు డ్రైవర్, R/o. వివేకానంద నగర్, కూకట్ పల్లి, N/o. ఏపీ రాష్ట్రం, కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం వుయ్యూరు గ్రామం. A2. గుమ్మడి నాగ శంకర్, S/o మురళి, వయస్సు: 23 సంవత్సరాలు, Occ: మార్కెటింగ్ సేల్స్‌మెన్, R/o. పాపారాయుడు నగర్, కూకట్‌పల్లి, N/o గుడ్లవల్లేరు గుడ్లవల్లేరు ఇల్లగే & మండలం, కృష్ణా జిల్లా, AP రాష్ట్రం.
A3. గుమ్మడి మురళి, S/o నాగేశ్వర్ రావు, వయస్సు: 54 సంవత్సరాలు, Occ: డ్రైవర్, R/o. పాపారాయుడు నగర్, కూకట్‌పల్లి, N/o. గుడ్లవల్లేరు గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, AP రాష్ట్రం.

మోడస్ ఆపరేషన్:
నిందితులు ఏ1 (సంపంగి లక్ష్మణ్), ఏ3 (గుమ్మడి మురళి) కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీలోని ప్రకాష్ ఇంజినీరింగ్ కార్యాలయంలో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వారు ఫిర్యాదుదారు వ్యాపార భాగస్వాములతో కూడా సన్నిహితంగా ఉన్నారు. నిందితుడు ఏ2 (గుమ్మడి నాగ శంకర్) ఏ3 (గుమ్మడి మురళి) కుమారుడు కూడా ఈ నేరంలో పాల్గొన్నాడు. ఫిర్యాదుదారుని కుటుంబం మియాపూర్‌లోని తమ కుమార్తె ఇంట్లో ఉంటోందని, ఫిర్యాదుదారుని నివాసంలో చోరీకి కుట్ర పన్నారని ఏ1, ఏ3లు తెలుసుకున్నారు. వారు ప్లాన్‌ని అంగీకరించిన A2తో తమ ప్లాన్‌ను పంచుకున్నారు. 28/29-11-2024 రాత్రి, సుమారు 1:00 AM సమయంలో, A1 మరియు A2, ముసుగులు మరియు చేతి తొడుగులు ధరించి, ఫిర్యాదుదారు యొక్క తాళం వేసి ఉన్న ఇంటికి వచ్చారు. తాళం పగులగొట్టేందుకు ఇనుప రాడ్‌తో సహా పనిముట్లను తీసుకెళ్లారు. సాక్షులు లేరని నిర్ధారించుకోవడానికి పరిసరాలను పరిశీలించిన తరువాత, వారు ప్రధాన తలుపు యొక్క సెంట్రల్ తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. నిందితులు బెడ్‌రూమ్‌కి వెళ్లి, అక్కడ అల్మీరాను బలవంతంగా తెరిచి, కింది వస్తువులను దొంగిలించారు: 80 తులాల బంగారు ఆభరణాలు, అందులో నెక్లెస్‌లు, గాజులు మరియు ఉంగరాలు మరియు నగదు: ?2 లక్షలు.

ఇంటిని దోచుకుని చోరీకి గురైన వస్తువులతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు.

రికవరీ చేయబడిన ఆస్తి :-
బంగారు వస్తువులు (75.4 తులాలు): డైమండ్ నెక్లెస్‌లు, బంగారు గాజులు, డిజైనర్ చెవిపోగులు మరియు ఉంగరాలతో సహా 27 వస్తువులు.
ముత్యాల వస్తువులు (175 గ్రాములు): పింక్ పెర్ల్స్ నెక్లెస్ సెట్, సౌత్ సీ ముత్యాల సెట్ మరియు బ్రాస్‌లెట్‌తో కూడిన పెర్ల్ నెక్లెస్.
వెండి వస్తువులు (157 గ్రాములు): ఆకుపచ్చ రాతి లాకెట్, బంగారు పూతతో కూడిన వెండి లాకెట్ మరియు ఉపకరణాలతో కూడిన వెండి నెక్లెస్.
Vivo (1) మరియు Oppo (2) స్మార్ట్‌ఫోన్‌లు.
యమహా FZ వాహనం.

పోలీసులు చేసిన ప్రయత్నాలు
బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఐపీఎస్., క్రైమ్స్ డీసీపీ కె.నర్సింహ, ఐపీఎస్., కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీసీఎస్ ఏసీపీ కె. కళింగరావు, కూకట్ పల్లి ఇన్ స్పెక్టర్ కె.ముత్తు, డీఐ బి.వెంకటేశం,
సీసీఎస్ బాలానగర్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజు, ఎస్ఐలు ఎస్.సతీష్‌రెడ్డి, గిరీష్, సీసీఎస్ ఎస్ఐ పోచయ్య కేసును గుర్తించి వారికి తగిన రివార్డు అందజేస్తామన్నారు.

డీసీపీ, బాలానగర్ జోన్
కె. సురేష్ కుమార్, ఐపీఎస్.,

పేద కుటుంబానికి అండగా నిలిచిన అక్షర ఫౌండేషన్ చైర్మన్ సోమ రవి

మానుకోట జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 33
మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు కొమ్ముగూడెం తండాలో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన రాజేశ్వరికి కాలు, చేతులు పుట్టిన తరుణం నుండి పోలియో ద్వారా అవి సచ్చుబడి పుట్టిన పాపని, ఎలాగో అలాగా పెంచుకుందాం అనే తరుణంలో, సంవత్సరాలు గడుస్తున్న చిట్టితల్లి రాజేశ్వరి కి మాట కూడా రాకపోవడంతో తల్లితండ్రులు తినలేని శోకసంద్రంలో పాపని అల్లారుముద్దుగా పెంచి పోషించి 20 సంవత్సరాలు గడుస్తున్న, గత పాలకులు ఎవరైనా సహాయం చేస్తారని ఎదురు చూస్తున్నా ఈ కుటుంబానికి, గత పదేళ్లుగా శాసనసభ్యులుగా ఉన్న బానోత్ శంకర్ నాయక్ ఎలాంటి సహకారం అందించకపోవడంతో, నూతనంగా ఎన్నుకోబడి ప్రస్తుతం శాసనసభ్యులుగా ఉన్న డాక్టర్ భూక్య మురళి నాయక్ ని తమ కుటుంబ పరిస్థితులు చెప్పిన ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఎమ్మెల్యేగా మురళి నాయక్ మాకు ఏమైనా సహాయం చేస్తారని, రాజేశ్వరి తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. కానీ ఇలాంటి దీనస్థితిలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయండి అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.
తల్లి తండ్రి వట్టెం నాగమ్మ- వట్టెం కొమ్మయ్య దంపతులకు 2004లో రాజేశ్వరి జన్మించింది. తల్లిదండ్రులకు రాజేశ్వరి అంగవైకల్యంతో పుట్టడం ఒక శాపంగా మారింది. కానీ తల్లిదండ్రులు అలా భావించకుండా రాజేశ్వరిని అల్లరి ముద్దుగా పెంచి పోషించి 20 సంవత్సరాల నుండి కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్నారు. అదేవిధంగా రాజేశ్వరి కి మాటలు రాకపోవడం చాలా బాధని కలిగిస్తుంది. కానీ తల్లిదండ్రులు రోజు మూడు పూటలా మహారాణి లాగా తన కూతుర్ని తల్లితండ్రులు వారి చేతుల మీదేగా తినిపిస్తూ, రాజేశ్వరిని అల్లారి ముద్దుగా చిన్న పసిపాప లాగా చూసుకుంటున్నారు.
ఇలాంటి దిన స్థితిలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి దేవుడిలాగా అక్షర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 8 వేల రూపాయల విలువైన నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అక్షర ఫౌండేషన్ చైర్మన్ సోమ రవి మాట్లాడుతూ అక్షర ఫౌండేషన్ బాధ్యులైన నహీదా, మల్లేశం, శ్యామ్, రవి రాజా, నాగేష్, విగ్నేష్, రాకేష్, కరణ్ సింగ్, వెంకట్, కృష్ణవేణి, వినాయక్, శ్రీకాంత్, వెంకన్న, కావేరి రైస్ మిల్స్- తీగలవేణి వీరి అందరి సహకారంతో ఈరోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులైన రాజేశ్వరికి ఈ విధంగా సహకారం అందించడం జరిగింది. పోలియో వలన చిన్ననాటి నుండి నడవడం, మాట్లాడడం రాదు. చాలా దిన వ్యవస్థలో ఉన్న ఈ కుటుంబాన్ని ఆదుకోగలరని కోరడం జరిగింది. దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేసి, ఈ కుటుంబాన్ని గట్టెక్కించవలసిందిగా మా అక్షర ఫౌండేషన్ తరపున వేడుకుంటున్నాను. ఎవరైనా దాతలు ఉంటే 091 81254 30319 ఈ నెంబర్కు ఫోన్ చేయగలరు. ఉండడానికి ఇల్లు కూడా సరిగ్గా లేని మీ కుటుంబాన్ని చూసి నీ వంతుగా సహాయ సహకారాలు అందిస్తారని, రాజేశ్వరిని ఆదుకుంటారనిఅక్షరఫౌండేషన్‌తరపునకోరుకుంటున్నా. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజేశ్వరిని సన్మానించి, దివ్యాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం ప్రభుత్వ ప్రధానోపాధ్యారాలు శివలక్ష్మి, అక్షర ఫౌండేషన్ సోమ రవి, కొమ్ముగూడెం గ్రామ కార్యదర్శి కృష్ణవేణి, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావిడియా మనోహర్ చౌహన్, శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పటల్ నేత్ర సహాయ వైద్యులు బానోతు లక్ష్మణ్, పి ఆర్ ఓ భూక్యా మోహన్ నాయక్, సూపర్వైజర్ రమేష్ పవర్, స్వామి, పూణెం శ్రీరాములు, గ్రామ యూత్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

గంజాయి స్వాధీనం ఒకరి అరెస్టు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం డిసెంబర్ 3 మెదక్ జిల్లా: నమ్మదగిన సమాచారం మేరకు గంజాయి విక్రయిస్తున్న ఒకరిని సోమవారం రాత్రి పట్టుకొని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనపరచుకున్నట్లు రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, చిన్నశంకరంపేటలో ఓ పరిశ్రమలో పనిచేస్తూ, సంపాదించిన డబ్బులు సరిపోకపోవడంతో,బీహార్ రాష్ట్రం కు వెళ్లిపోయారు. అక్కడ నుంచి గంజాయి తీసుకొని చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని పద్మనాభ స్వామి గుట్ట వద్ద గంజాయిని విక్ర హిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందిందని తెలిపారు. దీంతో చిన్నశంకరంపేట ఎస్సై. నారాయణ గౌడ్ తన సిబ్బందితో మిర్జాపల్లి ఎక్స్ రోడ్ పద్మనాభ స్వామి గుట్ట వద్ద సంఘటన స్థలానికి వెళ్లి గంజాయి విక్రయిస్తున్న కార్మికుడు రాజును అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 500 గ్రాముల గంజాయిని స్వాధీన పంచుకున్నట్లు సీఐ వెంకటరాజ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.03)
జనసముద్రం న్యూస్ మోత్కూర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి నెలకు రూ.25 వేలు పెన్షన్ ఇవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మోత్కూరులోని శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఏజెన్సీ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03

మానుకోట జిల్లా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహాన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహాన్ మాట్లాడుతూ శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు కొమ్ముగూడెం, లక్ష్మీపురం గ్రామం నందు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం, ఏజెన్సీ ప్రాంతాలలో పేదలకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయడం, పేదవారికి, ముసలివారికి కంటిని ప్రసాదించడం అనేది శ్రీ సత్య లయన్ చారిటబుల్ కమిటీహాస్పిటల్వారుప్రసాదించడం,మహబూబాబాద్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో క్యాంపులు నిర్వహించి, ఉచితంగా ఆపరేషన్లు చేయడం చాలామందికి కంటి చూపును ప్రసాదించి, జీవితంలో మరోసారి చూపులు ప్రసాదిస్తున్నారు

అని అన్నారు.
ఈ సందర్భంగా కొమ్ముగూడెం, లక్ష్మీపురంలో ఉన్న గ్రామ ప్రజలకు కంటి వైద్య శిబిరంలో 150 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు అని అన్నారు.కొమ్ముగూడెం, లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు.
ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరం, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహాన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి,ఉపాధ్యాయులు,కొమ్ముగూడెంగ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, అక్షర ఫౌండేషన్ చైర్మన్ సోమ రవి, అంగన్వాడీ టీచర్ సంగీత, హాస్పిటల్ మేనేజర్ ధరావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోత్ లక్ష్మణ్, అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వంకుడోత్ రమేష్ పవర్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్రాజశేఖర్,వెన్నెల,అనసూయ, కొమ్ముగూడెం యూత్ సభ్యులు మాలిక్, వెంకన్న, దేవేందర్, దేవ్ సింగ్,భీమా,పాఠశాలఉపాధ్యాయునిఉపాధ్యాయులు , గ్రామ సిబ్బంది స్వామి, పున్నేం శ్రీరాములు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి.

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్

- నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం.
- రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్ తో స్పష్టం.
- ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం.
- భారీగా తరలిరావాలని కార్యకర్తలకు,యువకులకు పిలుపు..

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)
పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు,రైతులు, కార్మికులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.గడిచిన ఏడాదిలో

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని,దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,రైతుల మీద ప్రేమతో 54 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తంచేశారు.

వికలాంగ సోదరులతో కలిసి వికలాంగుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వొడితల ప్రణవ్ బాబు

హుజురాబాద్ పట్టణంలో వికలాంగ సోదరులతో కలిసి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, వారితో కలిసి కేక్ కట్ చేసిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ వికలాంగ సోదరులకు ఎల్లవేళలా అండగా వుంటానని తెలియచేయడం జరిగింది.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బెజ్జంకి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్న జైనపల్లి మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి.వారితోపాటు జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.03,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని పి ఆర్ జి గార్డెన్స్ లో జిల్లా యువజన నాయకులు బొర్ర వెంకట రెడ్డి – స్వప్నల కుమార్తె మరియు కుమారుని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ జెడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి.నాయకులు నారగోని మహేష్ గౌడ్,పంజాల వెంకటేశ్,అమృతం శివకుమార్,దయానంద్ చారి,ఎండీ.మోయిన్,తుమ్మల నరసింహ రెడ్డి,పిట్టల శ్రీనివాస్,దేవరకొండ శ్రీనివాస్,ఉప్పలంచి శ్రీకాంత్,కుశంగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం అనేది శరీరానికే గాని సంకల్పానికి కాదు - ఎంఈఓ నాగయ్య

.జన సముద్రం న్యూస్,పినపాక , డిసెంబర్ 3.
వైకల్యం అనేది శరీరానికే గాని సంకల్పానికి కాదని పినపాక ఎంఈఓ నాగయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పినపాక మండలం బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో గల పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో దివ్యాంగులతో ప్రదర్శన, క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై దివ్యాంగులకు క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభ ను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని అన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఉపాధ్యాయులు సదరం సర్టిఫికెట్ పొందే విధానం పై వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. దేనిలో తీసిపోకుండా విభిన్న రంగాల్లో ప్రతిభాపాటవాలు దివ్యాంగులు కనబరుస్తున్నారని తెలియజేశారు.అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు శ్యాం నాయక్, అంబికా,దీవెన, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 5 జనసముద్రం న్యూస్
ఉట్నూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఉట్నూర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఎంతో ప్రతిభ కనబరిచి పతాకాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జాతీయస్థాయి పోటీలకు ఎన్నికవ్వడం చాలా అభినందించదగిన విషయమని క్రీడ శిక్షణ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 03
భీమారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్.వెంకటస్వామి 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మిచెక్కులు అందజేశారు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సుమారుగా 840 కోట్ల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర ప్రజలకు అందజేసినట్టు రానున్న రోజులలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు భీమారంలో రెండు కోట్లతో అభివృద్ధి పనులు నడుస్తున్నట్టు అవి పూర్తి అయిన వెంటనే మరో రెండు కోట్ల రూపాయల కేటాయిస్తానని ప్రజల భీమారం మండల ప్రజల సౌకర్యార్థం కోటి 34 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నిర్మిస్తున్నట్టు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ మండల ప్రత్యేక అధికారి కల్పన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేకుర్తి సత్యనారాయణ రెడ్డి పోడేటి రవి జరుపుల రాజ్ కుమార్ నాయక్ భూక్య లక్ష్మణ్ కొత్త సత్తిరెడ్డి అలకాటి తిరుపతి భానోత్ విజయ్ కొక్కుల నరేష్ భూనేని సుధాకర్ దుర్గం రాజు కొమ్ము అశోక్ యాదవ్ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలు అన్నిచోట్ల జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో 27 కల్యాణ లక్ష్మి చెక్కులు (27,0,3132/–రూపాయలు),71 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు (10లక్షల రూపాయలు) భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,సంధిగారి బసవయ్య,కాసుల ఆంజనేయులు గౌడ్,గూడూరు నిఖిల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమ శ్యామ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,బండారు ఆగమయ్యగౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి,కొమ్మిడి సుభాష్ రెడ్డి,నాయకులు నారగోని మహేష్,దయానంద్ చారి,రక్తాని కృష్ణ,బెండ ప్రవీణ్,పంజాలశ్రీనివాస్గౌడ్,టంటంరాఘవేందర్,పంజాల ఆంజనేయులు గౌడ్,ఆలేటి రామ్ కొండల్,దూడల మధు,బద్దం వాసుదేవ రెడ్డి,తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్,పొట్ట శరత్,ఉప్పలంచి శ్రీకాంత్,పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శక్తి అభియాన్ జాతీయ సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 3 జనసముద్రం న్యూస్
ఆదిలాబాద్ పట్టణం: ఈనెల 4 నుంచి మూడు రోజులపాటు మావల గ్రామంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించనున్న శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ జాతీయ సదస్సు ఏర్పాట్లను మంగళవారం ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమానికి శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ,తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క,జాతీయ కోఆర్డినేటర్ సౌజన్య,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్ తదితరులు పాల్గొంటారని

సుగుణక్క పేర్కొన్నారు.సదస్సులో భాగంగా ఈనెల 5న ఆదిలాబాద్ రూరల్ మండలం కండలా గ్రామంలో ఇందిరా ఫెలోషిప్ సభ్యులు పర్యటించి మహిళల హక్కులు, వారిని రాజకీయాల్లో ప్రోత్సహించడంపై అవగాహనకల్పించడంజరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీమావలమండలఅధ్యక్షుడుశేఖర్తదితరులు వున్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

మల్కాజ్గిరి డిసెంబర్ 3 జనసముద్రం న్యూస్
ప్రపంచవికలాంగులదినోత్సవంసంధర్భంగాజీ.హెచ్.యం.సి మల్కాజిగిరి సర్కిల్ వారు పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వికలాంగుల కార్య సంకల్పం (వికాసం) అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .ఎమ్మెల్యే మాట్లాడుతు దివ్యాంగుల పై ప్రతి ఒక్కరు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని , వివక్ష చూపకుండా వారిని అందరితో సమానంగా భావించాలని అన్నారు. సమాజానికి దివ్యాంగులే స్ఫూర్తి ప్రదాతలనిప్రతివిషయంలో వారికి తోడుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్. డి.పి. ఓ మల్లిఖార్జున్ ఏ.ఏం.హెచ్. ఓ నిర్మాల

సి. ఓ లు .వి.ఆర్.పి బాబూ తదితరులున్నారు

2023 డిసెంబర్ మూడో తేదీన డోర్నకల్ నియోజకవర్గంలో చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్.

డిసెంబర్ 3 జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్):
2023 డిసెంబర్ మూడో తారీఖున ఒక చరిత్ర సృష్టించిన రోజు చరిత్ర సృష్టించిన రోజు ఆ రోజు అనగా డోర్నకల్ నియోజకవర్గంలో కంచుకోట తెలంగాణలో అసెంబ్లీ ఎలక్షన్లో జరిగినటువంటి ఎలక్షన్లో అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్.(కాంగ్రెస్)115,587 ఓట్లుముందంజ 53,131ఓటు షేరు 60.01% డీ.ఎస్.రెడ్యా నాయక్ (బీఆర్ఎస్) 62,456 ఓట్లు ఓటు షేరు 32.42% అంటే ప్రజలు రామచందర్ నాయక్ గారికి నియోజకవర్గాన్ని పట్టనిగట్టారు. 2018 నుండి 2023 వరకు బిఆర్ఎస్ అక్రమాల్ని ప్రజలు కూర్చుకోలేకపోయారు అందుకే అంత భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి ఆకాశం కల్పించారు ప్రజలు 2023 డిసెంబర్ మూడో తారీకు ఒక గుర్తింపు ఉండిపోయే రోజు ప్రజలు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. డిసెంబర్ 4వ తారీఖు నుండి డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆ రోజు నుండి ప్రజలతో

కలిసిపోయి అనేక సంక్షేమ పథకాలు ఎన్నో అరుదైన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేనున్నానని కను నిత్యం ప్రజల్లో మమేకమై కలిసిపోయి ప్రజల్లో తిరుగుతున్నారు. ఇలాంటి ఎమ్మెల్యేని మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలు అనుకుంటున్నా. అందుకుగాను డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపిన రోజుది.

Published by Rajeshwari Publications,D.No.4–3–99–1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram